తప్పు లేని చోట
తలవంచకు
నమ్మకం లేని చోట
వాదించకు...!
- స్వామి వివేకానంద

Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 195 | మంగళవారం 06 జనవరి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## కేంద్రానికి ఇచ్చింది రూ.2 లక్షల కోట్లు
# వచ్చింది రూ.55వేల కోట్లు



- ఇదీ జీఎస్టీ అసలు స్వరూపం
- కేంద్రానికీ, రాష్ట్రానికి మధ్య భారీ ఆర్థిక అంతరం
- చట్ట సవరణ బిల్లుపై అసెంబ్లీలో వాడీవేడి చర్చ
- రాష్ట్రాలను కేంద్రం లూటీ చేస్తున్నదంటూ ఆగ్రహం
- బిల్లును ప్రతిపాదించిన మంత్రి జూపల్లి.. సభ ఆమోదం

హైదరాబాద్- సూర్య వాస్తవం

వస్తు సేవల బిల్లు (జీఎస్టీ) రూపంలో ప్రతి ఏటా తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న సొమ్ముకు, అక్కడి నుంచి తిరిగి రాష్ట్రానికి వస్తున్న సొమ్ముకు మధ్య భారీ ఆర్థిక అంతరం ఉన్నదని శాసనసభలో పలు పార్టీలకు చెందిన సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. జీఎస్టీ పేరుతో కేంద్రం.. రాష్ట్రాలను లూటీ చేస్తున్నదని వారు ఆక్షేపించారు. రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ దయాదాక్షణ్యాలపై ఆధారపడే విధంగా మోడీ సర్కార్ కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు.

అసెంబ్లీలో ఈ అంశంపై చర్చ కొనసాగుతున్న క్రమంలో ఎంఐఎం-బీజేపీ, కాంగ్రెస్-బీజేపీ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం కొనసాగింది. ఒకానొక దశలో బీజేపీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్, ఎంఐఎం సభ్యులు ఎదురుదాడికి దిగటంతో వారు వెనక్కి తగ్గక తప్పలేదు. సోమవారం శాసనసభలో 'తెలంగాణ

- మిగతా 2లో..



## జల వివాదాలను సామరస్యంతో
# పరిష్కరించుకుందాం

- తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమన్న సీఎం చంద్రబాబు
- కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం చేసి తీరతామని స్పష్టీకరణ
- తెలంగాణ సుప్రీంకోర్టుకు వెళ్లిన వేళ సీఎం కీలక వ్యాఖ్యలు

అమరావతి- సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న నదీ జలాల పంపకాల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుందామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమని, ఐక్యంగా ఉంటేనే దేశంలో అగ్రస్థానానికి చేరుకోగలమని ఆయన అన్నారు. సోమవారం గుంటూరులో జరిగిన మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన ప్రసంగించారు. పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఆపాలంటూ

- మిగతా 2లో..

## ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో
# ఏపీ వర్సిటీల పనితీరు మెరుగుపడాలి

- పనితీరు మెరుగుపర్చాలని వీసీలకు సూచన
- ఏపీ వర్సిటీల ర్యాంకులపై గవర్నర్ నజీర్ అసంతృప్తి...
- టాప్ 100లో కేవలం రెండు విశ్వవిద్యాలయాలు మాత్రమే ఉండటంపై ఆందోళన
- విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు రేకెత్తించేలా బోధన ఉండాలని సూచన
- రాష్ట్రంలో అక్షరాస్యత తక్కువగా ఉండటంపై దృష్టి సారించాలని పిలుపు




విజయవాడ - సూర్య వాస్తవం

జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాల పనితీరును తెలిపే ఎన్ఐఆర్ఎఫ్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడి ఉందని, ఈ పరిస్థితిని మెరుగుపరిచేందుకు వైస్ ఛాన్సలర్లు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. 2025 ర్యాంకింగ్స్ ప్రకారం రాష్ట్రంలోని 25 ప్రభుత్వ విశ్వ విద్యాలయాల్లో కేవలం ఆంధ్ర విశ్వవిద్యాలయం మాత్రమే టాప్-50లో, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం టాప్-100లో స్థానం సంపాదించాయని, ఇది ఆందోళన

- మిగతా 2లో..



## సమస్యలు వెంటనే
# పరిష్కరించండి

- ముఖ్యమంత్రికి టీజీడీఏ వినతి

హైదరాబాద్- సూర్య వాస్తవం

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజీడీఏ) కోరింది. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిని అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి.నరహరి, కోశాధికారి మహ్మద్ ఖాజా రవూఫుద్దీన్ తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఏకీకృత సర్వీస్ కండీషన్స్, పాలనలో స్పష్టత, జీతంలో స్థిరత్వం కోసం తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ)ని డైరెక్టరేట్ ఆఫ్ సైండరీ హెల్త్ సర్వీసెస్‌గా మార్చాలని వారు కోరారు.

డీపీహెచ్ డాక్టర్లకు డీఎంహెచ్ఓల్లో సీనియార్టీని పరిరక్షంచేలా జీవో నెంబర్ 142ను సవరించాలనీ, గ్రామీణ,

- మిగతా 2లో..



## తెలంగాణలో జనసేన
# కమిటీలన్నీ రద్దు

- ప్రస్తుత కమిటీలను రద్దు చేసినట్లు ప్రకటించిన రామ్ తాళ్లూరి
- కొత్తగా అడ్‌హాక్ కమిటీల ఏర్పాటు
- త్వరలోనే శాశ్వత కమిటీలను ఏర్పాటు చేయనున్న జనసేన

తెలంగాణ- సూర్య వాస్తవం

తెలంగాణలో జనసేన పార్టీకి కొత్త ఊపిరి పోసేలా హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని

2లో

## ఎంపీపీ ఎన్నికల్లో సైతం
# ప్రజాస్వామ్యం ఖూనీ

- కూటమి ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం
- ఉదయగిరి, రాయదుర్గంలో ఎంపీపీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణ
- వైసీపీ ఎంపీటీసీలపై దాడులు, కిడ్నాప్‌లకు పాల్పడ్డారని విమర్శ
- పోలీసులు టీడీపీకి కీలుబొమ్మలుగా మారారంటూ ధ్వజం
- రాష్ట్రాన్ని అరాచక రాజ్యంగా మార్చారంటూ కూటమి ప్రభుత్వంపై ఫైర్

2లో





## మాతృభాష మన మూలాలకు,
# మన సంస్కృతికి ప్రతీక

- గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన సీఎం చంద్రబాబు
- రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి
- ప్రపంచవ్యాప్తంగా 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వ్యాఖ్య

అమరావతి సూర్య వాస్తవం

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ చాటిచెప్పా రని కొనియాడిన సీఎంమాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక అని, ప్రపంచంతో పోటీ పడేందుకు ఆంగ్లం అవసరమే

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి



## మారిషస్ అధ్యక్షుడితో సీఎం చంద్రబాబు
# మర్యాద పూర్వక భేటీ...

- గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలు
- హాజరైన మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్

2లో

## ఎంపీపీ ఎన్నికల్లో సైతం
# ప్రజాస్వామ్యం ఖూనీ

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్, కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సాధారణ ఎంపీపీ ఎన్నికల్లో సైతం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ఎన్నికలను బలప్రదర్శన వేదికగా మార్చారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఉదయగిరి, రాయదుర్గం నియోజకవర్గాల్లో జరిగిన ఎంపీపీ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలను ఉదాహరిస్తూ, కూటమి ప్రభుత్వ దురహంకారాన్ని, ప్రమాదకర స్వభావాన్ని ఈ పరిణామాలు బట్టబయలు చేస్తున్నాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు మండలంలో ఎంపీపీ ఎన్నికలో ఓటు వేసేందుకు వెళుతున్న తమ పార్టీ ఎంపీటీసీలను నడిరోడ్డుపై అడ్డగించి, దాడులకు పాల్పడ్డారని జగన్ ఆరోపించారు. ఃఈ దాడిలో ఒక మహిళా ఎంపీటీసీ తీవ్రంగా గాయపడ్డారు. ఒక సభ్యుడిని కిడ్నాప్ చేశారు. మరొకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీటన్నింటి వెనుక ఉన్న ఏకైక ఉద్దేశం, వారు ఓటు వేయకుండా అడ్డుకోవడమే. భయాందోళనలు సృష్టించి, బలప్రయోగంతో వారి ఓటు హక్కును కాలరాయడం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తిని పాతేయడానికి పథకం ప్రకారం ప్రయత్నించారుః అని జగన్ వివరించారు. ఈ అప్రజాస్వామిక చర్యల సమయంలో పోలీసులు టీడీపీకి కీలుబొమ్మల్లా వ్యవహరిస్తూ, అధికార పార్టీకి మద్దతు పలికారని ఆయన విమర్శించారు. రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాల్ మండలంలో కూడా ఇదే తరహా పరిస్థితి చోటుచేసుకుందని జగన్ పేర్కొన్నారు. ఃఅక్కడ కూడా మా వైసీపీ ఎంపీటీసీలను నిర్బంధించి దూరంగా ఉంచారు. ఇంత జరుగుతున్నా పోలీసులు, ఎన్నికల అధికారులు మూగ ప్రేక్షకుల్లా ఉండిపోయారు. వారి అండతోనే అక్కడ ఎంపీపీ ఎన్నికను బలవంతంగా పూర్తి చేశారు అని ఆయన మండిపడ్డారు.

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను కిడ్నాప్ చేయడం, వారిపై దాడులు చేయడం, పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేయడం వంటి చర్యలు కూటమి ప్రభుత్వంలో సర్వసాధారణమైపోయాయని జగన్ విమర్శించారు. దేశానికి ప్రజాస్వామ్యం గురించి నీతులు చెప్పే చంద్రబాబునాయుడు, రాష్ట్రాన్ని అరాచక, ఆటవిక రాజ్యంగా మార్చినందుకు సమాధానం చెప్పాలి. ఒక చిన్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉందంటే, ఈ ప్రభుత్వం ఎంతగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందో, ఎంత ప్రజాస్వామ్య వ్యతిరేకంగా మారిందో స్పష్టమవుతోంది అని జగన్ వ్యాఖ్యానించారు.

## సమస్యలు వెంటనే
# పరిష్కరించండి

(మొదటిపేజీ తరువాయి)

విద్యాపరంగా ఇబ్బందులను తొలగించేందుకు వీలుగా ప్రొఫెసర్లను ఖాళీ పోస్టులకు బదిలీ చేయాలని కోరారు. గుర్తింపు ఉన్న ఏకైక సంఘంగా తమ అసోసియేషన్ ను జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చేర్చాలనీ, అసోసియేషన్ ఆఫీస్ బేరర్లకు ఆన్‌డ్యూటీ సౌకర్యం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభ్యర్థించారు.

## జల వివాదాలను సామరస్యంతో
# పరిష్కరించుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రతి ఏటా 3,000 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో వృథాగా కలుస్తున్నాయని, గతేడాది కృష్ణా, గోదావరి నుంచి ఏకంగా 6,282 టీఎంసీల నీరు సముద్రంపాలైందని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని నదులన్నింటినీ అనుసంధానం చేయాల్సిందేనని, కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గోదావరిలో పుష్కలంగా ఉన్న నీటిని తెలంగాణ వినియోగించుకుని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకున్నప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని అన్నారు. తెలుగు ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని, రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను శాశ్వతంగా పరిష్కరించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు అనేక ప్రాజెక్టులు చేపట్టి సాగునీటి వ్యవస్థకు బాటలు వేశారని చంద్రబాబు కొనియాడారు. నాగార్జున సాగర్ జలాలను సద్వినియోగం చేసుకునేందుకు ఎన్టీఆర్ ఎస్ఎల్‌బీసీ, ఎస్ఆర్‌బీసీ కాలువలు నిర్మించారని గుర్తుచేశారు. ఆ తర్వాత తాను ముఖ్యమంత్రిగా కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేశానని తెలిపారు. కృష్ణా డెల్టా ఆధునికీకరణతో నీటిని ఆదా చేసి, తెలంగాణకు 20 టీఎంసీల నీటిని కేటాయించి భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేశామని వివరించారు. గోదావరి నదిపై అలీ సాగర్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను కూడా చేపట్టామని తెలిపారు.

## మారిషస్ అధ్యక్షుడితో
## సీఎం చంద్రబాబు
# మర్యాద పూర్వక భేటీ...

అమరావతి - సూర్య వాస్తవం

ఈ కార్యక్రమం అనంతరం ధరమ్ బీర్ గోకుల్ తో చంద్రబాబు సమావేశం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్‌తో సోమవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. గుంటూరులో జరుగుతున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమం ముగిసిన అనంతరం వీరి భేటీ జరిగింది. ఈ సమావేశంలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు. మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ నేడు ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మారిషస్ అధ్యక్షుడికి వివరించారు. అలాగే, మారిషస్‌లో నివసిస్తున్న తెలుగు ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి స్పందించిన ధరమ్ బీర్ గోకుల్, గతంలో చంద్రబాబు మారిషస్‌లో పర్యటించిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరయ్యేందుకే మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగానే ఆయన ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు.

## ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో
# ఏపీ వర్సిటీల పనితీరు మెరుగుపడాలి

(మొదటిపేజీ తరువాయి)

కలిగించే విషయమన్నారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో పబ్లిక్ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా గవర్నర్ నజీర్ మాట్లాడుతూ.. ఃమన విశ్వవిద్యాలయాలు విద్యా పరిపక్వతలో వివిధ దశల్లో ఉన్నాయి. ఈ ర్యాంకులు మన పనితీరును సమీక్షించుకుని, టాప్-100లో చోటు దక్కించుకోవడానికి ప్రయత్నించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయిః అని అన్నారు. విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన, నైతిక విలువలను పెంపొందించే వాతావరణాన్ని సృష్టించాలని, నాణ్యతను బయటి అవసరంగా కాకుండా సంస్థ అంతర్గత సంస్కృతిగా మార్చుకోవాలని సూచించారు. స్వామి వివేకానంద చెప్పినట్లుగా విద్య అంటే మెదడులో సమాచారం నింపడం కాదని, మనసును సరైన మార్గంలో తీర్చిదిద్దడమని గుర్తుచేశారు. పాఠాలను కంఠస్థం చేయించే పద్ధతికి స్వస్తి పలికి, విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించేలా బోధన ఉండాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్య స్థూల ప్రవేశాల నిష్పత్తి (జీఈఆర్) 36.5గా ఉండి, జాతీయ సగటు (28.4) కన్నా మెరుగ్గా ఉండటం ప్రశంసనీయమని గవర్నర్ అన్నారు. అయితే, జాతీయ గణాంకాల నివేదిక ప్రకారం రాష్ట్ర అక్షరాస్యత శాతం జాతీయ సగటు కంటే తక్కువగా ఉందని, ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యతను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు, తొలి తరం అభ్యర్థుల అవసరాలపై విశ్వవిద్యాలయాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పినట్లుగా, విద్య అంతిమ లక్ష్యం నైపుణ్యం, నిపుణత కలిగిన మంచి మనుషులను తయారు చేయడమే. విశ్వవిద్యాలయాలు కేవలం బోధనా కేంద్రాలుగా కాకుండా, విజ్ఞానాన్ని సృష్టించే ఇంజిన్లుగా మారాలి. పరిశోధనలను ప్రోత్సహించడం ద్వారానే ఇది సాధ్యమవుతుందిః అని గవర్నర్ పేర్కొన్నారు. పారదర్శకమైన నిర్ణయాలు, జవాబుదారీతనంతో విశ్వవిద్యాలయాల విశ్వసనీయతను కాపాడాలని వీసీలకు దిశానిర్దేశం చేశారు. ఃఆదర్శ ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు వంతెనలుగా నిలిచి, భవిష్యత్తులో వారు సొంతంగా వంతెనలు నిర్మించుకునేలా ప్రోత్సహిస్తారుః అన్న నికోస్ కజాంత్జాకిస్ మాటలను గవర్నర్ ఈ సందర్భంగా ఉటంకించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు మానవ వనరుల బలోపేతంపై ఆధారపడి ఉందని, ఈ లక్ష్య సాధనలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు.

## కేంద్రానికి ఇచ్చింది రూ.2 లక్షల కోట్లు
# వచ్చింది రూ.55వేల కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

వస్తు సేవల పన్ను చట్టం-2017 సవరణ బిల్లు'ను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రతిపాదించారు. దీనిపై ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ, బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి, ఆ పార్టీ సభ్యుడు పాయల్ శంకర్, కాంగ్రెస్ సభ్యులు మదన్‌మోహన్, సూర్యనారాయణ, దానం నాగేందర్ మాట్లాడారు.

**రాష్ట్రాల వాటా పెంచాం-బీజేపీ సభ్యులు**

ఏలేటి మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. అన్ని రాష్ట్రాలతో సంప్రదించిన తర్వాతే కేంద్రరౌజీఎస్టీని తీసుకొచ్చిందని అన్నారు. ఆ కౌన్సిల్‌లో కూడా అన్ని రాష్ట్రాల ఆర్థికశాఖ మంత్రులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఈ వాస్తవాలను పక్కనబెట్టి కేంద్రంపై, ప్రధాని మోడీపై విమర్శలు చేయటం తగదని హితవు పలికారు. పాల్వాయి హరీశ్ మాట్లాడుతూ జీఎస్టీ విషయంలో కేంద్రం అన్ని రాష్ట్రాలకు సమన్యాయం చేస్తోందని అన్నారు. రాష్ట్రాలకు ఇచ్చే వాటాను 38 శాతం నుంచి 42 శాతానికి పెంచిందని గుర్తుచేశారు. ఈ దశలో దానం నాగేందర్ జోక్యం చేసుకుని కేంద్రానికి వకాల్తా పుచ్చుకుని మాట్లాడటం సరికాదని అన్నారు. సభ నియమావళిని తెలుసుకుని మాట్లాడాలంటూ బీజేపీ సభ్యులనుద్దేశించి చెప్పారు.

**పొంతనలేదు : మంత్రి జూపల్లి**

సభ్యుల ప్రశ్నలకు మంత్రి జూపల్లి వివరణ ఇస్తూ జీఎస్టీ అమల్లోకి వచ్చింది మొదలు ఇప్పటి వరకు తెలంగాణ నుంచి కేంద్రానికి రూ.2.02 లక్షల కోట్లు వెళ్లాయని తెలిపారు. అక్కడి నుంచి మనకొచ్చింది రూ.55 వేల కోట్లేనని వివరించారు. బీజేపీయేతర రాష్ట్రాల పట్ల కేంద్రం ఈ విధంగా వివక్షను చూపుతోందని విమర్శించారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జీఎస్టీ చట్ట సవరణ బిల్లును సభ ఆమోదిస్తున్నట్టు ప్రకటించారు.

**సెస్‌ల పేరుతో కేంద్రం లూటీ : ఎంఐఎం**

ఎంఐఎం శాసనసభాపక్షనేత అక్బరుద్దీన్ మాట్లాడుతూ జీఎస్టీని ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటిదాకా తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్లిన పన్నులెన్ని? అక్కడి నుంచి ఇక్కడకు వచ్చిందెంతో చెప్పాలంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి అంశంలోనూ దక్షణాది రాష్ట్రాలపై కక్ష కడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణ పాటించాలంటూ 30 ఏండ్ల క్రితం కేంద్రం ఆదేశాలిస్తే, వాటిని దక్షణాది రాష్ట్రాలు తూ.చా తప్పకుండా పాటించాయని గుర్తు చేశారు.

అదే ఇప్పుడు ఆ రాష్ట్రాలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు, నిధులంటూ కేంద్రం చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఆ క్రమంలో జనాభా నియంత్రణను పాటించిన దక్షణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తెలంగాణ తీవ్రంగా నష్టపోతోందని తెలిపారు. ఒకేదేశం-ఒకే పన్ను అంటూ ఊదరగొడుతున్న కేంద్రరౌ వివిధ రాష్ట్రాల్లోని వైవిధ్యాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోవటం లేదంటూ ప్రశ్నించారు. జీఎస్టీ వల్ల పెట్రోల్, డీజిల్‌పై వేసే పన్నులు, సెస్‌లన్నీ కేంద్రం ఖాతాలోకే పోతున్నాయని చెప్పారు. దేశంలోని ఒక బడా కార్పొరేట్ కంపెనీ ప్రయోజనాల కోసం మోడీ సర్కార్ పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపి పంపిణీ చేస్తోందని, దీంతో బైకుల ఇంజిన్లు పాడైపోతున్నాయని వివరించారు

## తెలంగాణలో జనసేన
# కమిటీలన్నీ రద్దు

(మొదటిపేజీ తరువాయి)

జనసేన కమిటీలన్నిటినీ రద్దు చేస్తున్నట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి అధికారికంగా ప్రకటించారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ, వీరమహిళ, యువజన, విద్యార్థి విభాగాలకు చెందిన కమిటీలను పూర్తిగా తీసేసి, వాటి స్థానంలో తాత్కాలిక అడ్‌హాక్ కమిటీలను నియమించారు. ఈ అడ్‌హాక్ కమిటీలు మొత్తం 30 రోజుల పాటు పనిచేస్తాయి. ఈ కమిటీ సభ్యులు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 300 వార్డులకు వెళ్లి విస్తృతంగా పర్యటిస్తారు. అక్కడ చురుకైన కార్యకర్తలను గుర్తించి, ప్రతి వార్డు నుంచి కనీసం ఐదుగురు సభ్యుల జాబితాను సిద్ధం చేసి పార్టీ కార్యాలయానికి సమర్పిస్తారు. ఈ నివేదికల ఆధారంగా త్వరలోనే కొత్త శాశ్వత కమిటీలను ప్రకటించి, పార్టీని సంస్థాగతంగా మరింత పటిష్ఠం చేయనున్నారు. ఈ పునర్వ్యవస్థీకరణతో తెలంగాణలో జనసేనకు కొత్త జోష్ వచ్చి, క్షేత్రస్థాయిలో బలమైన నాయకత్వం ఏర్పడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. పవన్ నాయకత్వంలో పార్టీ మరింత చురుగ్గా ముందుకు సాగుతుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

## 18న మేడారంకు
# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- జనవరి 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర
- ఈ నెల 19న మేడారం గద్దెల పునరుద్ధరణ
- రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గద్దెల పునరుద్ధరణ

హైదరాబాద్- సూర్య వాస్తవం




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 18న మేడారం వెళ్లనున్నారు. జనవరి 28 నుంచి 31 వరకు జరిగే మహా జాతరకు ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. అమ్మవార్ల గద్దెల పునరుద్ధరణతో పాటు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. వేలాది మంది భక్తులు నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ నెల 19న మేడారం గద్దెల పునరుద్ధరణ జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పునరుద్ధరణ కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సహా మంత్రులు హాజరు కానున్నారు.

## మాతృభాష మన మూలాలకు,
# మన సంస్కృతికి ప్రతీక

- గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన సీఎం చంద్రబాబు
- రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి
- ప్రపంచవ్యాప్తంగా 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వ్యాఖ్య

అమరావతి సూర్య వాస్తవం

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ చాటిచెప్పా రని కొనియాడిన సీఎంమాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక అని, ప్రపంచంతో పోటీ పడేందుకు ఆంగ్లం అవసరమే అయినప్పటికీ మాతృభాషను విస్మరిస్తే మన ఉనికినే కోల్పోయినట్లు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటన చేశారు. గుంటూరులోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరంలో మూడు రోజులుగా జరుగుతున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు వేడుకల్లో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "సంక్రాంతి కంటే ముందు వచ్చిన పండుగ ఈ ప్రపంచ తెలుగు మహాసభలు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు పేరును ఈ వేదికకు పెట్టడం చాలా సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు.

తెలుగు భాషకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, దేశంలో వందలాది భాషలు ఉన్నప్పటికీ ప్రాచీన హోదా పొందిన ఆరు భాషల్లో తెలుగు ఒకటని గుర్తుచేశారు. హిందీ, బెంగాలీ, మరాఠీ తర్వాత దేశంలో అత్యధికంగా మాట్లాడే నాలుగో భాష తెలుగు అని, ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వివరించారు. ఈ మహాసభలకు దాదాపు 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకావడం తెలుగు భాష గొప్పతనానికి నిదర్శనమని అన్నారు.ఆధునిక తెలుగు భాషకు పితామహుడైన గిడుగు వెంకట రామ్మూర్తి సేవలను తెలుగు జాతి ఎప్పటికీ మరువలేదని చంద్రబాబు కొనియాడారు. "'నేను తెలుగువాణ్ణి.. నాది తెలుగుదేశం' అని గర్వంగా చాటిచెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్' అని ప్రశంసించారు. 1985లోనే ఎన్టీఆర్ ముందుచూపుతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించారని గుర్తుచేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్ర విభజన తర్వాత రాజమహేంద్రవరంలో తెలుగు వర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని భాషను సులభంగా పరిరక్షించుకోవచ్చని చంద్రబాబు సూచించారు. "ప్రస్తుతం ఎన్నో కొత్త యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. మనం తెలుగులో మాట్లాడితే చాలు, అవి సమాధానం చెబుతున్నాయి. టైప్ చేయడం రాని వారు కూడా సాంకేతికత సాయంతో భాషను వినియోగించుకునే సౌలభ్యం ఏర్పడింది" అని వివరించారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు, వాటిని భావి తరాలకు అందించేందుకు ఇలాంటి మహాసభలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. జనవరి 3న ప్రారంభమైన ఈ మహాసభలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రపంచ నలుమూలల నుంచి తెలుగు భాషాభిమానులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సంపాదకీయం

## ఇండోర్ ఘటన కనువిప్పు కావాలి

ఏమాత్రం ఆలోచన ఉన్నవారైనా సరే, మంచినీళ్ల పైప్‌లైన్ మీద మరుగుదొడ్డి కడతారా? ఇంటింటికీ సరఫరా అయ్యే నీటిలో మురుగు నీరు వచ్చి కలుస్తుంటే అధికారులు ఏం చేస్తున్నట్లు? అలా కట్టిన మరుగుదొడ్డి గుంత నుంచి పెల్లుబికిన వ్యర్థ జలాలు, ఆ టాయిలెట్ కింద నుంచి వెళ్తున్న ప్రధాన తాగునీటి పైప్‌లైన్‌లో కలవడంతో ఇండోర్‌లో విషాదాన్ని మిగిల్చింది. జీవితాన్ని సంతోషంగా గడపాలంటే ముందు ఆరోగ్యం బాగుండాలి. ఊరికే జబ్బు పడకూడదంటే జనావాసాల్లో పారిశుద్ధ్య సమస్యలు లేకుండా ఉండడంతో పాటు ప్రతిఒక్కరూ సురక్షితమైన తాగునీటికి నోచుకోవాలి. ఈ రెండు కరువైన చోట రోగాలు విజృంభించి అకాల మరణాలకు మూలమవుతాయి. మన దేశంలో చాలా మందికి కనీసం మంచినీరు అందించలేని పరిస్థితుల్లో చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఉండడం ఆలోచించాల్సిన విషయం. ఒక పక్క భారత్ త్వరలో ప్రపంచంలోనే అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తుంది అని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ సరైన తాగునీటి కోసం కొట్లాడుతున్న పరిస్థితి కానీ, తాగునీటికి సరైన వసతి లేని గ్రామాలు, పట్టణాలు ఇప్పటికీ దేశంలో చాలానే ఉన్నాయి. దేశంలో దాదాపు ప్రతీ ఏటా 37.7 మిలియన్ల మంది నీటి సంబంధించిన వ్యాధు లతో కాలగర్భంలో కలిసిపోతున్నట్లు తెలుస్తోంది. సగటున దేశంలో రోజూ 585 మంది కలుషిత నీరు తాగడం వలన, నీటి సంబంధించిన వ్యాధులతో మరణిస్తున్నారు అని పలు నివేదికలు పేర్కొంటు న్నాయి. ఇటీవల కాలంలో మహారాష్ట్ర, కర్ణాటక, కేరళలో వరుసగా కలుషిత నీటి ఉదంతాలు చోటుచేసుకోగా తాజాగా స్వచ్ఛ నగరంగా పేరు పొందిన ఇండోర్‌లోని భగీరథ్‌పుర ప్రాంతంలో కలుషిత నీరు తాగడం వల్ల సుమారు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.

ప్రజల ప్రాణాలకు కలుషిత వ్యర్థాలతో ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా చూసే బాధ్యత ప్రభుత్వాలేదనని గుర్తు చేస్తూ ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ 2010లో స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన పరిసరాలను మానవ హక్కుల్లో అంతర్భాగంగా గుర్తించింది. కానీ నిర్లక్ష్యంలో తేలియాడుతున్న అధికార యంత్రాంగం కారణంగా వ్యక్తిగత, గృహావసరాలకు తగినంత మంచినీటిని నిరం తరం పొందే హక్కు జన భారతానికి ఉన్నా లేనట్లుగానే అనిపిస్తున్నది.

వరుసగా ఎనిమిదేళ్లపాటు దేశంలోనే శుభ్రమైన నగరంగా పురస్కారాలు పొందిన ఇండోర్‌లోనే పరిస్థితి ఇలా ఉంటే.. చెత్త, మురుగునీటికి ఆవాసాలుగా పేరు పడ్డ హైదరాబాద్, విజయవాడ, వైజాగ్, తిరుపతి, తదితర నగరాల పరిస్థితి ఏమిటనేది ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. ఏటా 3.77 కోట్ల మంది భారతీయులు కలుషిత నీళ్లలో నుంచి పురుడు పోసుకునే జబ్బుల బారినపడుతున్నారు. 15 లక్షల మంది పిల్లలు డయేరియాతో చనిపోతున్నారు. జల కాలుష్యంతో ప్రజల అనారోగ్యం దెబ్బతింటుండడంతో దేశం ఏడాదికి 7.3 కోట్ల పనిదినాలను నష్టపోతుంది. దానివల్ల భారత్‌కు సంవత్సరానికి 60 కోట్ల డాలర్ల ఆర్థిక నష్టం సంభవిస్తోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ నేటికీ అందరికీ కనీసం విద్య, వైద్యం అందుబాటులో లేదు. అక్షరాస్యత అంతంత మాత్రంగానే ఉంది. ఇక మహిళల్లో బహు తక్కువ అక్షరాస్యత ఉన్న మాట వాస్తవం. దేశంలో చాలా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ 'లిక్కర్ కిక్' పైనే ఆధారపడి ఉండడం చాలా దురదృష్టకరమైన విషయం. ఏ ప్రభుత్వాలైన ఆ రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని కోరుకోవాలి. కానీ మన ప్రభుత్వాలు ముఖ్యంగా పండగ వేళల్లో, ప్రత్యేక రోజుల్లో మద్యం ఎక్కువగా ఉత్పత్తి చేయడంతో పాటు ఆ మద్యాన్ని బాగా సేవించి, ప్రభుత్వాలకు ఆదాయం పెరగడానికి వీలుగా టైం పొడిగింపు ద్వారా ఎక్కువ మంది తాగుబోతులును తయారు చేసే ప్రయత్నం జరుగుతున్నది. తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలి. దేశం అభివృద్ధి, ఔన్నత్యం ఆ దేశ ప్రజల నైపుణ్యాలపైన ఆధారపడి ఉంటుంది.. ఉత్పత్తి రంగంలో, సేవా రం గాల్లో ప్రజలు పాలుపంచుకోవడం ద్వారా దేశాభివృద్ధి ఆధారపడి ఉంటుంది... మన పాలకులు కలలు కంటున్న వికసిత్ భారత్ సాధ్యం కావాలంటే, ప్రభుత్వాలు ప్రజల కనీస అవసరాలు తీర్చుకోవడానికి అవసరమైన విద్యను అందించాలి.. వైద్య రంగా న్ని బలోపేతం చేయడానికి సన్నాహాలు చేయాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. వలసలు తగ్గించాలి.. ఓటు బ్యాంకు రాజకీయాలు మానాలి. ఎప్పుడూ ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత, సంక్షేమ పథకాలుపై ఆధారపడి బతికే జీవితాల నుంచి బయట పడేందుకు చర్యలు చేపట్టాలి. ఆ విధంగా ప్రభుత్వాలు ప్రజల జీవన స్థాయి మెరుగు పరిచే ఆశయాలను రూపొందించుకుని, ప్రతీ నూతన సంవత్సరం నూతన విధానాలు ద్వారా ప్రజల తలసరి ఆదాయం పెరగడానికి కొత్త కొత్త ప్రాజెక్టులు రూపొందించి వాటిని అమలు చేయాలి. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టే కలుషిత వ్యర్థాలకు చెక్ పెట్టే ప్రయత్నం జరగాలి. అదే సమయంలో ప్రజలు కూడా ప్రభుత్వాలు ఎలా పనిచేస్తున్నా యో, ఏ లక్ష్యం కోసం తహతహలాడుతున్నారో అర్థం చేసుకోవాలి. ప్రఖ్యాత రష్యా నాయకుడు లెనిన్ చెప్పినట్లు 'పాలకుల వ్యూహాలు గ్రహించలేనంత వరకు ప్రజలు మోసపోతూనే ఉంటారు' అనే విషయం ఇకనైనా మన ప్రజలు అర్థం చేసుకోవాలి. ప్రజలను రకరకాల కార్యక్రమాలు ద్వారా మభ్యపెడుతున్న ప్రభుత్వాలకు తగిన రీతి లో ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలి. నేటి పాలకులకు, ప్రభుత్వాలకు తగిన రీతిలో ప్రజలు గుణపాఠం నేర్పడమే మన గురుతర బాధ్యత అని ప్రజలు, జెన్ జెడ్ యువత గ్రహించాలి.

# ఏపీలో రసవత్తరంగా స్థానిక పోరు

**విజయవాడ - సూర్య వాస్తవం**

తెలంగాణలో లోకల్ ఫైట్ అయిపోయింది. నెక్ట్స్ ఏపీలో స్థానిక సమరానికి సమయం ఆసన్నమైందన్న టాక్ వినిపించింది. దీంతో ఏపీలోనూ స్థానిక ఎన్నికల న్యూస్ హాట్ టాపిక్ అయింది. స్టేట్ ఈసీ రివ్యూస్ లోకల్ బాడీ పోల్స్‌పై అప్డేట్స్ కమింగ్ అప్ అన్నట్లుగా మార్చే శాయికానీ ఏపీలో పంచాయతీ పోరుకు ఇంకా టైమ్ పట్టబోతోందట. ఏపీలో స్థానిక పోరు ఇంట్రెస్టింగ్ గా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతుంది. సరిగ్గా ఇదే టైమ్‌లో లోకల్ బాడీస్ గడువు కూడా దగ్గర పడుతోంది. దీంతో స్థానిక సమరంపై కూటమి సర్కార్ ఫోకస్ పెట్టిందన్న టాక్ వినిపించింది.. న్యూఇయర్ స్టార్టింగ్‌లోనే పంచాయతీ ఎలక్షన్స్‌కు వెళ్లేందుకు ప్లాన్ చేస్తోందని కూడా ప్రచారం జరిగింది. స్టేట్ ఈసీ రివ్యూలు కూడా ఏపీలో లోకల్ ఫైట్‌పై ఆసక్తిని పెంచేశాయి. కట్ చేస్తే ఏపీలో ఇప్పట్లో పంచాయతీ ఎన్నికల పోరు జరిగే అవకాశం కనిపించడం లేదంటున్నారు. గడువుకంటే ముందే పంచాయతీ ఎన్నికలు పెట్టాలని ప్రభుత్వం భావించినా, కొన్ని కారణాల వల్ల ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదట. పంచాయతీల పునర్విభజన, విలీనం పూర్తికాకపోవడం ఎన్నికల నిర్వహణకు అడ్డుగా మారిందంటున్నారు. వచ్చేనెల 2వ తేదీ నుంచి జనగణన ప్రారంభమవుతున్నందున పంచాయతీల విభజన జరగడం లేదని, దాంతో లోకల్ ఫైట్ ఆలస్యమయ్యే అవకాశం ఉందంటున్నారు. ఏపీలో పంచాయతీ పాలకవర్గాలకు 2026 ఏప్రిల్ 2వ తేదీ వరకు గడువు ఉంది. పాలకవర్గాల పదవీకాలం పూర్తయిన వరకు ఆ పంచాయతీ పరిధిలో మార్పులు, చేర్పులు చేయడం చట్టపరంగా కుదరదని చెబుతు న్నారు. దీంతో జనవరిలో ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ ఆలోచన మార్చుకుని.. పంచాయతీల పాలకవర్గాల గడువు ముగిసిన తర్వాతే ఎన్నికలు పెట్టాలని నిర్ణయానికి వచ్చిందట. ప్రభుత్వ ఆలోచనల ప్రకారం వచ్చే ఏడాది జూన్ లేదా జులై నెలల్లోనే పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు. వాస్తవానికి మూడు నెలలు ముందుగా అంటే జనవరిలోనే ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచనలు కూడా ఇచ్చింది. స్టేట్ ఈసీ కూడా ఎన్నికల సన్నాహాలు స్పీడప్ చేసింది. జనవరిలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. అయితే కొన్ని రాజకీయ అంశాలు..మరికొన్ని టెక్నికల్ అంశాలు..పంచాయతీ పోరును లేట్ చేస్తుందన్న టాక్ వినిపిస్తోంది. ప్రభుత్వంలో పంచాయతీ పాలకవర్గాలు ఉన్నంతకాలం మార్పులు చేయ రాదని చట్టం చేశారు. ప్రస్తుతం పంచాయతీల పునర్వి భజనకు ఈ చట్టమే అడ్డంకిగా మారిందట. గత ఎన్నికల్లో వైసీపీ సర్పంచ్‌లను ఏకపక్షంగా గెలుచుకుంది. ఇప్పుడు కూటమి కూడా అదే స్థాయిలో విజ యం సాధించాలని ప్లాన్ చేస్తోంది. ఇందుకోసం కొన్ని రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వానికి టీడీపీ, జనసేన నేతల నుంచి ప్రతిపాదనలు వెళ్లాయట. కొన్ని పంచాయతీల్లో విపక్షం బలంగా ఉండటంతో వాటిని రెండుగా విడగొట్టడం లేదా దగ్గరలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం చేయాలనే ప్రతిపాదన ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 150 ప్రపోజల్స్ వచ్చినట్లు చెబుతున్నారు. ప్రభుత్వం ఈ ప్రతి పాద నలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం చేసిన చట్టంతో న్యాయ వివాదాలు తలెత్తే అవకాశం ఉండటంతో.. ఏప్రిల్ 2వరకు వెయిట్ చేయాలని ప్రభుత్వం భావిస్తోందట. అప్పటి స్టేట్ ఈసీకి కొత్త కమిషనర్ వస్తాడని..కొత్త కమిషనర్ ద్వారానే ఎన్నికలు పెట్టాలనేది కూడా ఓ ఆలోచన అంటున్నారు. ఏదేమైనా ఏపీలో పంచాయతీ పోరు జూన్ లేదా జులైలోనే జరిగే అవకాశం ఉందన్న టాక్ అయితే బలంగా వినిపిస్తోంది.




# వైసీపీ హైకమాండ్‌కు ట్రబుల్స్

## తలనొప్పిగా మారిన 50 నియోజకవర్గాలు

**విజయవాడ - సూర్య వాస్తవం**

వైసీపీలో డిఫరెంట్ సినారియో... కొందరు లీడర్లు సైలెంట్ మోడ్‌లో ఉంటే.. మరికొందరు ఇప్పటి నుంచే టికెట్ రేసులో రచ్చ కెక్కుతున్నారు. డబుల్స్‌తో.. వైసీపీ హైకమాండ్‌కు ట్రబుల్స్ తప్పట్లేదు. ఈ సమస్య పెద్దగానే ఉంది.. ఒకే నియోజకవర్గంలో ఇద్దరు, ముగ్గురు నేతల మధ్య పోటీ క్యాడర్‌ను అయోమయంలో పడేస్తుంది. ఒక్కటి కాదు రెండు కాదు ఏకంగా 50 నియోజకర్గాల కుంపట్లు.. వైసీపీ పెద్దలకు తలనొప్పిగా మారాయట. వర్గపోరుకు జగన్ ఎలా చెక్ పెట్టబోతున్నారు? నేతలకు సీట్లు ఎలా అడ్జస్ట్ చేయబోతున్నారు? గతమంతా ఓ లెక్క. 2024 నుంచి ఇంకో లెక్క అన్నట్లు ఉంది వైసీపీ పరిస్థితి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి ఫ్యాన్ పార్టీ డిఫరెంట్ సిచ్యువేషన్స్‌ను ఫేస్ చేస్తోంది. ఓవైపు సైలెంట్ అయిన నియోజకవర్గ ఇంచార్జ్‌లు.. మరోవైపు అయోమయంలో క్యాడర్..యాక్టీవ్‌గా లేని అధిష్టానం అన్నట్లుగా.. అంతా గజిబిజి గందరగోళం అన్నట్లుగా ఉందట సీన్. ఇది చాలదన్నట్లు..అసలే ప్రతిపక్షంలో ఉన్నామంటే..చాలా నియోజకవర్గాల్లో వర్గపోరు హెడెక్‌గా మారిందట. 50 నియోజకవర్గాల్లో ఆధిపత్య పోరు..కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం ఇప్పటినుంచే టికెట్ ఫైట్ నడుస్తోంది. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు నేతలు. నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల కోసం ఓవైపు.. తాము రేసులో ఉన్నామని చెప్పుకునేందుకు నేతలు ఆరాటపడుతున్నారట. పోటాపోటీగా యాక్టివిటీ చేస్తూ..క్యాడర్‌ను డైలమాలో పడేస్తున్నారట. దాదాపు 50 నియోజకవర్గాల్లో నేతల ఆధిపత్య పోరు హైకమాండ్‌కు తలనొప్పులు తెచ్చి పెడుతోందట. 2024 ఎన్నికలకు ముందు భారీగా నియోజకవర్గ ఇంచార్జ్‌లను మార్చేశారు జగన్. ఆ మార్పులతో వైసీపీ అనుకున్న రిజల్ట్ సాధించకపోగా.. వ్యతిరేక ఫలితాలు చవి చూడాల్సి వచ్చింది. ఆ మార్పులతో ఇప్పటికీ సమస్యలు కొన సాగుతూనే ఉన్నాయి. ఒకే నియోజకవర్గంలో ఇద్దరు, ముగ్గురు నేతలు పోటీ పడుతున్నారు. వారి మధ్య పోటీని కంట్రోల్ చేయడానికి డీలిమిటేషన్ అస్త్రం తీసుకొస్తున్నారు అధినేత జగన్. ఏపీలో నియోజకవర్గాల పెంపుపై ఆశావహులు చాలానే ఆశలు పెట్టుకున్నారు. ఇక వైసీపీలో అయితే ఆ లిస్ట్ చాలానే ఉంది. చాలా వరకు నియోజకవర్గాల్లో ఇద్దరు నేతలు..కొన్నిచోట్ల ముగ్గురు లీడర్లు పోటీ పడుతున్నారు. ఇంచార్జ్ ఒకరికి మాత్రమే అవకాశం ఉన్నా..మిగిలిన వాళ్లు సెకండ్ పవర్ సెంటర్‌గా తయారవుతున్నారు. దీంతో పార్టీ క్యాడర్, నియోజకవర్గ స్థాయి నుంచి మండల, గ్రామస్థాయి నేతలు ఎటూ తేల్చుకోలేని అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు. లీడర్ల టికెట్ ఫైట్‌తో వైసీపీలో రాజకీయ రచ్చకు రోడ్డెక్కుతోంది. 2024 ఎన్నికలకు ముందు నియోజకవర్గాల ఇంచార్జులను పెద్ద ఎత్తున మార్పులు, చేర్పులు చేశారు జగన్. దీంతో చాలామందికి పోటీకి అవకాశం లేకుండా పోయింది. కొత్త వారికి అవకాశాలు వచ్చాయి. కొందరికి స్థాన చలనాలు కలిగాయి. అయితే ఎన్నికల్లో ఓటమితో ఇప్పుడు ఆ మార్పులే తలనొప్పిగా మారాయి. పాత కొత్త ఇంచార్జ్‌లు ఒకే నియోజకవర్గంలో రాజకీయం చేస్తున్నారు. వీరికి తోడు కొత్తగా పోటీ చేయ్యాలనుకునే వారు యాడ్ అవుతున్నారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో ఇంచార్జ్ కోసం ద్విముఖ త్రిముఖ పోటీ నడుస్తుంది. ఒకరు ఫిర్యాదులు, పైచేయి సాధించడం కోసం చేస్తున్న ఫీట్లు చూస్తూ పార్టీ క్యాడర్ ఎవరివైపు నడవాలో తెలియడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇలాంటి ఫిర్యాదులు, పంచాయితీలు తాడేపల్లికి ఎక్కువగా వస్తున్నాయట. అయితే వీటిపై అధినేత జగన్ నేరుగా నేతలను పిలిపించి మాట్లాడుతున్నారట. ఎక్కడెక్కడైతే ఇద్దరు, ముగ్గురు నేతలు టికెట్ కోసం పోటీ పడుతున్నారో..వాళ్లందరిపైనా డీలిమిటేషన్ అస్త్రం వాడుతున్నారట జగన్. విభేదాలతో మొదటికే మోసం వస్తుందని.. కలిసి పని చేసి పార్టీని బలోపేతం చెయాలని కోరుతున్నారట. కొత్తగా నియోజకవర్గాలు పెరుగుతున్నాయి.. అందరికీ అవకాశాలు వస్తాయని భరోసా కల్పిస్తున్నారట జగన్. ఇప్పట్లో నియోజకవర్గ ఇంచార్జ్‌లను మార్చే ఆలోచన తనకు లేదని..విభేదాలు పెట్టుకుంటే క్యాడర్ ఇబ్బంది పడతారని లీడర్లకు దిశానిర్దేశం చేస్తున్నారట. ఇక మహిళలకు సీట్లు పెరుగుతాయని.. ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని క్లాస్ తీసుకుంటున్నారట జగన్. డీలిమిషన్ అయితే సరే కాకపోతే ఈ డబుల్స్‌తో వస్తున్న ట్రబుల్స్‌ను ఎలా డీల్ చేస్తారో చూడాలి.



# కాంగ్రెస్‌లో వైసీపీ నేతలు..

**విజయవాడ- సూర్య వాస్తవం**

ఏపీ కాంగ్రెస్‌పై దృష్టి పెట్టింది అధినాయకత్వం. రాష్ట్రంలో ఎలా బలపడాలి అన్నదానిపై ఫుల్ ఫోకస్ చేసింది. దూరమైన వర్గాలను దరి చేసుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా కాపు సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. జాతీయస్థాయిలో ప్రతి రాష్ట్రంలో అనుసరించాల్సిన వ్యూహంపై కాంగ్రెస్ పార్టీ మేథో మథనం చేస్తోంది. అందులో భాగంగా ఏపీ నుంచి కాపులకు పగ్గాలు అందిస్తేనే కాంగ్రెస్ పార్టీ ఉనికి చాటుకోగలదని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దానికి కారణం లేకపోలేదు. రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిలకు పార్టీ పగ్గాలు అందించినా.. పెద్దగా వర్కౌట్ కాలేదు. ఆ సామాజిక వర్గంలో ఎంత మాత్రం మార్పు లేదు. ప్రస్తుతం కాపు సామాజిక వర్గంలో మెజారిటీ ప్రజలు టిడిపి కూటమి వైపు ఉన్నారు. అయితే కాపుల ఓటు బ్యాంకు ఎప్పుడు స్థిరంగా ఉండదు. పరిస్థితులకు తగ్గట్టు మారుతూ ఉంటుంది. కమ్మ సామాజిక వర్గంలో మెజారిటీ ప్రజలు టిడిపి వైపు ఉంటారు. ఎస్సీ ఎస్టీలతోపాటు బీసీలు చెరో పార్టీల వైపు ఉంటారు. ఇప్పుడు గాని కాపులను ఆకర్షిస్తే.. వచ్చే ఎన్నికల నాటికి ఉనికి చాటుకోవచ్చు అన్నది కాంగ్రెస్ ఆలోచన. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొత్తుకు ముందుకు రావచ్చు అన్నది కూడా ఒక అంచనా. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో వామపక్షాలతో పొత్తు పెట్టుకోవాలి. లేకుంటే కాంగ్రెస్ లైన్లోకి రావాలి. అది జరగాలంటే షర్మిల నాయకత్వ మార్పు కావాలి. ఆపై ఏదో ఒక సామాజిక వర్గ బలం కాంగ్రెస్కు ఉండాలి. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన చాలామంది కాపు నేతలకు ఢిల్లీ నుంచి ఫోన్లు వస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏపీ బాధ్యతలను అంతర్గతంగా కాంగ్రెస్ అధినాయకుల్లో ఒకరైన ప్రియాంక గాంధీ చూస్తున్నట్లు సమాచారం. ఆమె నేరుగా కొంతమంది కాపు నాయకులకు నేరుగా ఫోన్ చేసినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినట్లు టాక్ నడుస్తోంది. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు టిడిపిలో ఉండి.. గుర్తింపు లేని నాయకులను కాంగ్రెస్ పార్టీ టార్గెట్ చేసినట్లు సమాచారం. అయితే ఇందులో చాలామంది నేతలు కొద్దిరోజులు ఆలోచించుకుని చెబుతామని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఒక్కొక్కరు కాకుండా.. గుంప గుత్తిగా ఒకేసారి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు కొందరు నేతలు నిర్ణయించుకున్నట్లు సమాచారం. అది కూడా రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా అడుగులు వేసేందుకు సూత్రప్రాయంగా ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే కాపు నేతల్లో చరిష్మ ఉన్న వారికి పార్టీ పగ్గాలు అందించాలని భావిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ప్రముఖంగా వంగవీటి మోహన్ రంగా కుమారుడు రాధాకృష్ణ పేరు వినిపిస్తోంది. ప్రస్తుతం ఆయన తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. కానీ యాక్టివ్ గా లేరు. నామినేటెడ్ పదవి కోసం ఎదురుచూస్తున్నారని తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీలోకి వస్తే రాష్ట్ర పగ్గాలు అందిస్తామని ప్రియాంక గాంధీ నేరుగా చెప్పినట్లు సమాచారం. ఈ విషయంలో ఓ మాజీ ఎంపీ అనుసంధాన పాత్ర పోషిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే కాపు నేతలు ఓ డజను మంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ అందుకు కొంత సమయం తీసుకోవాలని చూస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో 2029 ఎన్నికల్లో ఏపీలో పొత్తుల ద్వారా అయినా.. ఓట్లతోపాటు సీట్లు పెంచుకోవాలని చూస్తోంది కాంగ్రెస్. మరి ఆ పార్టీ ప్రయత్నాలు వర్కౌట్ అవుతాయా? లేదా? అన్నది చూడాలి.



# మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు



**పులివెందుల– సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారు జామున నుండి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మా భిషేకం, లింగాష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చింత కుంటను ధీకర రెడ్డి, నిర్వ హకులు మాట్లాడుతూ శివాలయంలో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనంగా నిర్వహించడం జరు గుతోంద న్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుంద న్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండోమెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

### - నారెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లి – సూర్య వాస్తవం :** రాబోవు సార్వత్రిక ఎన్నికల నాటికి కడప జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తయారు చేయ డమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని తులసి రెడ్డి అన్నారు. ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అనుమతితో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షలను, నగర అధ్యక్షలను ఇటీవల నియమించారు. వైయస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షరాలిగా శ్రీమతి విజయ్ జ్యోతిని తిరిగి నియమించారు.అదేవిధంగా కడప నగర అధ్యక్షునిగా సయ్యద్ గౌస్ పీరాను నియమించారు. ఈ సందర్భాన్ని పురస్క రించుకొని వారు సోమవారం వేంపల్లిలో రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డిని గౌరవపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు తులసి రెడ్డి వేంపల్లి కాంగ్రెస్ నాయకులు వారిని సన్మానించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ త్వరలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు, తర్వాత రాబోవు సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేయాలని సూచించారు. పాత, కొత్త అనే తేడా లేకుండా కాంగ్రెస్ నాయకులను,కార్యకర్తలను అందరినీ కలుపుకొని పోయి పార్టీని పటిష్టం చేయాలని తులసి రెడ్డి వారికి సూచించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం రావాలని ఆకాంక్షంచారు.

## సీడీపీఓగా బాధ్యతలు స్వీకరించిన యల్లమ్మ



**గుత్తి– సూర్య వాస్తవం :** గుత్తి ఐసీడీఎస్ సీడీపీఓగా యల్లమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఐసీడీఎస్ సూపర్వైజర్లు, సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఉరవకొండ ఏసీడీపీఓ నుంచి వారు ఎఫ్ఏసీ సీడీపీఓగా పదోన్నతి పొందారు. ఆమె మాట్లాడుతూ గుత్తి ఐసీడీఎస్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు సక్రమంగా పనిచేసేలా, పౌష్టికా హారం అందేలా చూస్తానని తెలిపారు.

## ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్, సాఫ్ట్వేర్ పోటీలకు ఆర్కే వ్యాలీ విద్యార్థులు ఎంపిక



**వేంపల్లి – సూర్య వాస్తవం :** ట్రిబుల్ ఐటీ విద్యార్థులకు జనవరి మూడవ, నాలుగో తేదీలలో ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్, సాఫ్ట్బాల్ టోర్నమెంట్ నిర్వహించబడింది. ఏ టోర్నమెంట్లో హ్యాండ్ బాల్లో విజేతలుగా, సాఫ్ట్బాల్ లో రన్నర్లుగా, ఆర్ వ్యాలీ క్యాంపస్ విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. వారు అద్భుతమైన ప్రతిభని కనబరిచిన విద్యార్థులను దక్షణ జోన్ యూనివర్సిటీ టోర్నమెంట్కు అర్జీయూకేటీ యూనివర్సిటీ జట్టుగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ వ్యాలీ క్యాంపస్ డైరెక్టర్ ఏవీఎస్ఎస్ కుమారస్వామి గుప్తా ఏవో పెనుగొండ రవి కుమార్ అలాగే వ్యాయామ విద్య విభాగ అధ్యాపకులు పివి రమణా రెడ్డి, వి.బాలయ్య శంషాద్ బేగం విద్యార్థులను అభినందించారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరికి ఘన సన్మానం



**వేంపల్లె – సూర్య వాస్తవం:** సోమవారం విజయవాడలోని విజయ వాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరిని ఆయన నివాస గృహంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వేణు గోపాల్ రెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువ, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఏపి సిఎం చంద్రబాబు నైతృత్వంలో కూటమి ప్రభుత్వ పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, అభివృద్ధి బాటలో రాష్ట్రం ముందుళ్తుందన్నారు.

### పాలమూరు - రంగారెడ్డి, రాయలసీమ

# ఎత్తిపోతల పథకాలు రెండూ అక్రమ ప్రాజెక్టులే

**- ఇవి ప్రజల కోసం కాదు.. కమిషన్ల కోసం**
**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లి – సూర్య వాస్తవం :** పాలమూరు –రంగారెడ్డి, రాయల సీమ ఎత్తిపోతల పథకాలు రెండు కూడా అక్రమ ప్రాజెక్టులు అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. కృష్ణా నది మీద శ్రీశైలం రిజర్వాయర్ ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న పాలమూరు రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులు అక్రమ ప్రాజెక్టులు. వీటికి కేంద్ర జల సంఘం సిఫారసు గానీ కృష్ణా నది యాజమాన్య బోర్డు సిఫారసు గానీ అపెక్స్ కౌన్సిల్ అనుమతి గానీ లేవు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో 11వ షెడ్యూల్లో ఈ ప్రాజెక్టుల ప్రస్తావనే లేదు. ఈ రెండు ప్రాజెక్టులకు బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు కూడా చేయలేదు. అయినప్పటికీ కమీషన్ల కక్కుర్తి తో కేసీఆర్ ముఖ్యమంత్రిగా టిఆర్ఎస్ ప్రభుత్వం 2015 జూన్ 10న 35200 కోట్ల రూపాయల అంచనాతో ఏడాదికి 90 టీఎంసీలు కృష్ణా జలాలను శ్రీశైలం రిజర్వాయర్ లో 817 .5 0 అడుగుల నుండి ఎత్తిపోసే విధంగా జీవో 105 జారీ చేసింది అదేవిధంగా 6190 కోట్ల రూపాయల అంచనా తో ఏడాదికి 30 టీఎంసీలు శ్రీశైలం రిజర్వాయర్ నుండి 817.5 అడుగుల ఎత్తు నుండి ఎత్తిపోసే విధంగా 11 –6 –2015 న జీవో 107 ద్వారా డిండి ఎత్తిపోతల పథకానికి పరిపాలన మంజూరు చేసింది. నీటి కేటాయింపులు, అనుమతులు లేని కారణంగా ఈ రెండు కూడా అక్రమ ప్రాజెక్టు లే ఈ రెండు ప్రాజెక్టుల మీద తెలంగాణ ప్రభుత్వం దాదాపు 35 వేల కోట్ల రూపాయలు అనవసరంగా ఖర్చు చేసింది.కానీ ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వలేదు.ఇచ్చే పరిస్థితి రాదు. తెలంగాణ ఖజానాకు కన్నం వేసి నీకింత నాకింత అన్న విధంగా కాంట్రాక్టర్లు ప్రభుత్వ పెద్దలు ప్రజల సొమ్మును దోచుకున్నారు. అదే మాదిరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా నది మీద శ్రీశైలం రిజర్వాయర్ ఆధారంగా రోజుకు మూడు టీఎంసీలు చొప్పున నీటిని ఎత్తిపోసే విధంగా నిర్మించ తలపెట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకం కూడా అక్రమ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు కు కూడా కేంద్ర జల సంఘం సిఫారసు గానీ, కృష్ణా నది యాజమాన్య బోర్డ్ సిఫారసు గానీ,అపెక్స్ కౌన్సిల్ అనుమతి గానీ, నీటి కేటాయింపులు గాని లేవు. విభజన చట్టంలో 11వ షెడ్యూల్లో చేర్చిన పథకాలలో ఈ ప్రాజెక్టు లేదు.

అయినప్పటికీ కమిషన్ల కక్కుర్తితో 5– 5 –2020 న జగన్ ప్రభుత్వం 3378 కోట్ల రూపాయల అంచనా తో పరిపాలన మంజూరు ఇచ్చింది. దాదాపు 700 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. ఈ లోపల గవినోళ్ల శ్రీనివాస్ అనే వ్యక్తి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేశారు.29 –10 2020 న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ప్రాజెక్టును చేపట్టకుండా స్టే ఇచ్చింది.అప్పటికే దాదాపు 700 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది . కాంట్రాక్టర్ మెగా కృష్ణారెడ్డి కోసం,ప్రభుత్వ పెద్దల కమిషన్ కోసం ఈ ప్రాజెక్టును మంజూరు చేయడం జరిగిందని స్పష్టమవుతోంది.

మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లా ప్రజల పేరు చెప్పి తెలంగాణ లో సిఆర్, రాయలసీమ ప్రజల పేరు చెప్పి ఆంధ్రప్రదేశ్లో జగన్మోహన్ రెడ్డి కమిషన్లు దండుకొని ఒక ఎకరాకు కూడా నీరు ఇవ్వకుండా రాష్ట్ర ఖజానాకు కన్నం వేయడం జరిగింది. పాలమూరు– రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాల ద్వారా కేసీఆర్ తెలంగాణకు ద్రోహం చేస్తే, రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా జగన్మోహన్ రెడ్డి సీమాంధ్రకు ద్రోహం చేశారు.ఈ సత్యాన్ని ప్రజలు గ్రహించాలి.

తెలుగు గంగ, గాలేరు నగరి హంద్రీనీవా, వెలిగల్లు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, అన్నమయ్య ఇలాంటి అనేక సాగునీటి ప్రాజెక్టులు నిధులు లేక నీరసించి నత్త నడకన సాగుతూ ఉంటే చంద్రబాబు ప్రభుత్వం పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టు చేపడతానని చెప్పడంవిడ్డూరం. అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుంది చంద్రబాబు ప్రభుత్వ వాలకం అని తులసి రెడ్డి ధ్వజమెత్తారు.

## రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేసిన ఘనత చంద్రబాబుదే

**- నికర జలాలు రాకుంటే ఉద్యమం తప్పదు**
**- మాజీ మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ : కంచర్ల సర్వోత్తమ్ రెడ్డి**



**పులివెందుల– సూర్య వాస్తవం:** రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు దే అని మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కంచర్ల సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం జగన్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో చంద్రబాబు ద్రోహం బయటపడిందని ఆయన అన్నారు. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు నాయుడు ఇరుక్కుంటాడనే ఉద్దేశంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కుమ్మక్కయారన్నారు. కేవలం స్వప్రయోజ నాల కోసమే రాయలసీమ ఎత్తిపోతల పథకానికి చంద్రబాబు మంగళం పాడారని ఆయన అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చెప్పిన మాటలే ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు. పర్యావరణాలు అనుమతులు లేవన్న సాకుతో చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును నిలిపివేశారని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న ప్రతిసారి ఆంధ్రప్రదేశ్కు నీటి గండ మేనని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కాపాడడంలో చంద్రబాబు విఫలమయ్యారన్నారు. రాయలసీమ ఎడారిగా మార్చే కుట్రకు కూటమి నాయకులు పాల్గొని ఆయన అన్నారు. రాయల సీమకు రావలసిన నికర జలాలు రాకుంటే ఉద్యమం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రఘురాం రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం... ప్రాణదాతలు అవుదాం

**- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన వైఎస్ మనోహర్ రెడ్డి**



**పులివెందుల – సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని న్యాక్ బిల్డింగ్ సమీపంలోని సుంకులమ్మ గుడి వద్ద సోమవారం పర్నర్స్ పదవ జన్మదిన పురస్కరించుకొని ఎస్టి నాయకుడు చలపతి ఆధ్వర్యంలో రక్తదాన శిబిర కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజమాని ఇరికిరెడ్డి వీరారెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లె కిషోర్, ఎస్టి సంఘ అధ్యక్షుడు చెన్నకేశవులు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అంతకుముందుగా అభిరామ్ పుట్టినరోజు కేకును వారు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభిరామ్ పుట్టినరోజు సందర్భంగా ఇప్పటికీ 9 సార్లు చలపతి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం గొప్ప విశేషం అన్నారు. రక్తదానం చేయడం వలన మరి కొంతమందికి ప్రాణ దాతలు అవతారన్నారు. రక్తదానం చేసిన వారిని వారు అభినందించారు. అభిరామ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపు కోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వారు దీవించారు. ఈ కార్యక్రమంలో నీ తమ్ముడుత సేవ సమితి అధ్యక్షుడు రాజు, వెంకటపతి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అనాధవృద్ధుల పట్ల శ్రద్ధ చూపాలి

**- టీడీపీ నేత మోండోడు గౌస్**
**- బిటెక్ రవి పెళ్లి రోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం**



**వేంపల్లె – సూర్య వాస్తవం :** సమాజంలోని అనాధవృద్ధుల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని టిడిపి నేత మొండోడు గౌస్ అన్నారు. సోమవారం టిడిపి పులివెందుల నియోజకవర్గం ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) పెళ్లి రోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల పట్ల, అనాధల పట్ల ప్రేమ, ఆప్యాయత కలిగి ఉండడం మానవధర్మం అని, తమ అభిమాన నాయకుడు బిటెక్ రవి, జడ్పీటీసీ లతారెడ్డి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా ఈ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అనంతరం పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిలాని, సుభాహాన్, హబీబ్, కైఫ్, పీరు ఆశ్రమ నిర్వాహకుడు అల్ఫాన్స్ రెడ్డి, వృద్ధులు పాల్గొన్నారు.

## రాజముద్రతో పాస్ బుక్కులు పంపిణీ

**లింగాల – సూర్య వాస్తవం :** ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ఃఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంః పంపిణీ చేస్తోంది. కాగా, లింగాల మండలంలోని, రామన్నుతల పల్లి, గ్రామ పంచాయతీలో, సోమవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో, తెదేపా మండల ఇంచార్జి దేవి రెడ్డి సంజీవరెడ్డి పులివెందుల, మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ఐదేళ్లలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని, ఇష్టారాజ్యంగా పాస్ పుస్తకాలు ముద్రించి, రైతులను ఇబ్బందులకు గురిచేశారని, తాతల తండ్రుల నాటి నుంచి వస్తున్న రైతుల భూములకు, పాలకుల ఫోటోలు ముద్రించడం ఏంటని, ఈ విధానానికి స్వస్తి పలుకుతూ, కూటమి ప్రభుత్వం కేవలం 'రాజముద్ర' తో కూడిన పుస్తకాలను తీసుకువచ్చిందని రైతు సోదరులకు తెలిపారు. ఈ సందర్భంగా cడిప్యూటీ తాసిల్దార్c నరేంద్ర మాట్లాడుతూ... కొత్తగా ఇస్తున్న పాస్ పుస్తకాలలో అధునాతన టెక్నాలజీని ఉపయోగించామని, ప్రతి పాస్ పుస్తకం పై cక్యూఆర్ కోడ్c ఉంటుందని, స్మార్ట్ ఫోన్ ద్వారా ఈ కోడ్ స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన పూర్తి వివరాలు కనిపిస్తాయని తెలిపారు. దీనివల్ల రికార్డుల, ట్యాంపరింగ్, అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర, మండల సర్వేర్ పార్వతీ, టీడీపీ నాయకులు, ముని యాదవ్, ఈశ్వర్ రెడ్డి, బలిరెడ్డి, గంధర్ రెడ్డి, మరి కొంతమంది పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు నాయకత్వంలో భూ సమస్యలను పరిష్కరిస్తున్నాం

## - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి - సూర్య వాస్తవం :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో భూ సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపుతున్నామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో రైతులకు భూ హక్కు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అదేవిధంగా ఇట్టి పట్టాలు ఇంటి నిర్మాణం మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2004లో కుటగుళ్లలో ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో పెద్ద కుంభకోణం జరిగిందన్నారు. 60 మంది లబ్ధిదారులు 20 సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. రెవెన్యూ క్లినిక్ ద్వారా వారి సమస్యను పరిష్కరించామని.. ల్యాండ్ పొజిషన్ సర్టిఫిట్ తో పాటు 60 మంది లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేసామన్నారు. వ్యవస్థల మీద నమ్మకం సన్నగిల్లే విధంగా జగన్ వ్యవహ రించాడని.. జగన్ పాలన లో భూకబ్జాలు సెటిల్మెన్లు తప్ప ప్రజలకు చేసింది శూన్యమని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సమర్థవంతంగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. శాశ్వత సమస్యకు పరిష్కారం చూపిన కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్డీవో వివిఎస్ శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా బహావుద్దీన్, కేఎస్ బహావుద్దీన్, కౌన్సిలర్ గంగరాజు, టిడిపి నాయకులు, శంకర తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలకు ముసాబవుతున్న లేగ దూడల ప్రదర్శన



**తనకల్లు - సూర్య వాస్తవం:** శ్రీ సత్య సాయి జిల్లా తనకల్లు మండల పరిధిలో బొంతలపల్లి పశు వైద్యశాల లో పాల్యం వారి పల్లి గ్రామం నందు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం డి.ఎ.హెచ్.ఓ- పుట్టపర్తి, డి.డి - పెనుగొండ, ఈవో - డి.ఎల్.డి.ఏ అనంతపురం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శన కొరకు 60 దూడలను బొంతలపల్లి, టి.సదుం, కొక్కంటి, కోర్తికోట గ్రామ ప్రజలు తీసుకురావడమైనది. అన్ని దూడలను పరిశీలించి బహు మతులు ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతి శ్రీ హరి ప్రసాద్, ఉస్తిన్ పల్లి అనే రైతు దూడకు ఇవ్వడం జరిగింది.డాక్టర్ సుభదాసు, డిఏహెచ్ఓ మాట్లాడుతూ ఎదకు వచ్చినటువంటి పశువులకు ఆడ దూడ పుట్టే ఎద సూదిని ఉచితంగా అందించే కార్యక్రమం వచ్చిందని 1850 రూపాయలు విలువచేసే ఎద సూదిని ఉచి తంగా పశువులకు వేస్తారని ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని భవి ష్యత్తులో మగదూడలు పుడితే వాటిని పెంచుకోలేక అమ్ముకొనే పరిస్థితి రాకూడదని తెలియజేశారు. డాక్టర్ వెంకటేష్ ఈవో డిఎల్ డి ఏ మాట్లాడుతూ దూడల ప్రదర్శన ప్రతి మండలంలో ఒకటి ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని వచ్చిన రైతులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరిజ,డాక్టర్ ఎం కేశవయ్య, డాక్టర్ శివ శంకర నాయక్, పి హరినాథ్ రెడ్డి ,డాక్టర్ ఎం రవి నాయక్, పి విజయకుమార్, పశు వైద్యసహాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టం పేరు మార్పుపై అవగాహన

**లింగాల - సూర్య వాస్తవం :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, పేరు మార్చి నూతనంగా రూపొందించిన చట్టం వి బి జి రామ్ జి వికశిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్‌గా పేరు మార్పును అధికారులు లింగాలలో నిర్వహించిన గ్రామ సభలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చట్టంలో ప్రతి ఒక్కరికి 125 రోజులు ఉపాధి కల్పించడం జరుగుతుందని అదే విధంగా ఉపాధి హామీ కూలీల వేతనాలను కూడా పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని వాటిలో భాగంగానే రోజు కూలీలకు ఇచ్చే కనీస వేతనాన్ని 2004 పెంచుతూ నిర్ణయం తీసుకున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, హరి కిషోర్, టెక్నికల్ అసిస్టెంట్ సత్య నారాయణ రెడ్డి, విఆర్ఓ నారాయణ, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ రవి తేజ సర్పంచ్, టీడీపీ నాయకులు తిరుపాల్ రెడ్డి, బ్రాహ్మయ పాల్గొన్నారు.




# స్వచ్ఛ సంక్రాంతి - వీబీ జీ రామ్ జీపై గ్రామసభ



**వేంపల్లె - సూర్య వాస్తవం :** నందిపల్లి గ్రామంలో సోమవారం స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం మరియు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్రామీణ ఆజీవిక మిషన్ (వీబీజీ రామ్ జీ) పథకంపై గౌరవ సర్పంచ్ ఎం. సులోచన గారి అధ్యక్షతన గ్రామసభ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం స్థానంలో అమల్లోకి తీసుకువచ్చిన వీబీ జీ రామ్ జీ పథకానికి సంబంధించిన లక్ష్యాలు, ప్రయోజనాలు, అమలు విధానాలపై గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చెత్తరహిత గ్రామపంచాయతీలు లక్ష్యంగా "స్వచ్ఛ సంక్రాంతి" పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామసభలలో భాగంగా నందిపల్లిలో కూడా ఈ గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా డిఎల్‌డిఒ విజయలక్ష్మ మాట్లాడుతూ "స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమం. ఇది సమర్థవంతంగా అమలైతే గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ గణనీయంగా మెరుగుపడుతుంది. ఫలితంగా గ్రామాలు పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా మారి ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తాయి" అని తెలిపారు. అనంతరం ఎంపీడీఓ కుళాయమ్మ మాట్లాడుతూ "వీబీ జీ రామ్ జీ పథకం ద్వారా ఉపాధి హామీ పనిదినాలు 125 రోజులకు పెరగడం, 15 రోజుల్లో పని కల్పించని పక్షంలో ఆటోమేటిక్ నిరుద్యోగ భృతి లభించడం, అలాగే జీతాల చెల్లింపులో ఆలస్యం జరిగితే రోజువారీ పరిహారం చెల్లించే విధానం వంటి అనేక ప్రజాప్రయోజనాలు ఉన్నాయని" వివరించారు. ప్రజలు కూడా స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగస్వామ్యం వహించాలని తెలియజేశారు.



పంచాయతీ కార్యదర్శి చరణ్ కుమార్ మాట్లాడుతూ "నందిపల్లిని చెత్తరహిత గ్రామంగా అభివృద్ధి చేయాలంటే గ్రామ ప్రజలందరూ తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీకి అందించడంతో పాటు పరిశుభ్రతను పాటిస్తూ పంచాయతీకి సంపూర్ణ సహకారం అందించాలి" అని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ విజయలక్ష్మ, ఎంపీడీవో కుళాయమ్మ, పంచాయతీ కార్యదర్శి చరణ్ కుమార్,ఏపీ పార్వతి,ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ రవి నాయక్, ఇతర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

## - గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేధార రవికుమార్



**వేంపల్లె - సూర్య వాస్తవం :** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, దిశా నిర్దేశంలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం శరవేగంగా పూర్తయింది. ట్రయల్ రన్‌లో భాగంగా ఢిల్లీ నుంచి వచ్చిన విమానం దిగిన కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారని గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రుల కళ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఆరంభం కావడంతో సహకరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిఎంఆర్, ఎల్ అండ్ టి, డిజిసిఏతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సరికొత్త చరిత్రకు నాంది అల్లూరి సీతారామరాజు ఎయిర్ పోర్ట్, భోగాపురం అని 2015లో నారా చంద్రబాబు నాయుడు సంకల్పించారని నాడు కేంద్రాన్ని ఒప్పించి భూసేకరణ చేసి పనులు మొదలు పెట్టారని అన్నారు. తరువాత ఐదేళ్ల వచ్చినవారు పట్టించుకోలేదని మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఈ 18 నెలల్లో పనులు పూర్తి చేసి సిద్ధంగా ఉంచిందని తెలిపారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ అయినా, రాష్ట్ర అభివృద్ధి అయినా అది విజనరీ నేత నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమని గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ తెలిపారు.

# రాష్ట్రస్థాయి సైకిల్ పోటీల్లో బాలికల పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గంలోని మేధా డిఫెన్స్ అకాడమీ క్రీడామైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి సైకిల్ క్రీడా పోటీల్లో బ్రహ్మంగారి మఠం మండలం శ్రీ గోవిందమాంబ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రవల్లిక నందిని సంధ్యా షర్మిల రమణి బాయ్ అత్యుత్తమ ప్రదర్శించి ఘన విజయం సాధించారు. విజయనగరం కృష్ణా, కర్నూలు అనంతపురం ప్రకాశం చిత్తూరు జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్లో చిత్తూరు జిల్లా జట్టును 3-1 గోల్స్ తేడాతో ఘటకంగా ఓడించి కడప జిల్లా రాష్ట్ర జట్టులోకి చోటు సంపాదించారు. వీరు తదుపరి పులివెందులలో జరిగే నేషనల్ లెవెల్ సైకిల్ పోలో ట్రోఫీకి ఎంపికయ్యారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాయురాలు విజయలక్ష్మ తెలుగు ఉపాధ్యాయుడు లెక్కల కొండారెడ్డి పి.డి పుష్పలత అభినందించి జాతీయస్థాయిలో కూడా విజయం సాధించాలని వారు ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నారాయణమ్మ, చెన్నమ్మ, చంద్రిక, సంధ్యారాణి, ఎలిజిబెత్ రాణి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.




# న్యాయస్థానాన్ని అవమానించిన ఎస్ఐలను సస్పెండ్ చేయాలి

## - పత్తికొండలో న్యాయవాదుల నిరసన

**పత్తికొండ - సూర్య వాస్తవం :** న్యాయస్థానాన్ని అవమానించిన ఎస్ఐల తీరును ఖండిస్తూ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన ర్యాలీ చేపట్టారు. సోమవారం కర్నూలు జిల్లా, పత్తికొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు దగ్గరి నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మధుబాబు, సీనియర్ నాయకులు కారన్న, సురేష్, ఎల్లారెడ్డి మాట్లాడుతూ... గత డిసెంబర్ 24వ తేదీ పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు యందు సరెండర్ అయ్యేందుకు వచ్చిన ముద్దాయి శివన్నను చిప్పగిరి ఎస్ఐ సతీష్ కుమార్, పత్తికొండ ఎస్ఐ విజయ్ కుమార్ కాలర్ పట్టుకుని బయటకు ల్యాక్కెళ్ళడం జరిగిందని, సరెండర్ అయ్యేందుకు వచ్చిన ముద్దాయిని ఇలా తీస్కుళ్లడం అన్యాయమని అడ్డు వచ్చిన అడ్వకేట్ రవికుమార్ ను దూషించడం అన్యాయమని తెలిపారు. ఈ విషయంపై పత్తికొండ డిఎస్పీకి వినతిపత్రం అందజేసినా ఇంతవరకు ఎస్ఐ లను సస్పెండ్ చేయకుండా, వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వివరించారు. ఎస్ఐల ప్రవర్తనకు పత్తికొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు మద్ధతుగా కర్నూలు జిల్లా వ్యాప్తంగా కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో న్యాయ వాదులు నిరసనలు చేపడుతున్నారని వివరించారు. న్యాయస్థానాన్ని అవమానించిన ఎస్ఐలను సస్పెండ్ చేసేంతవరకు నిరసన కార్య క్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. న్యాయస్థానాన్ని అవమానించిన ఎస్ఐలను సస్పెండ్ చేయాలని ప్రభుత్వం దృష్టికి ఈ ఘటనను తీస్కుళ్లలని ఆర్డీఓ భరత నాయక్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# రాయలసీమ హక్కుల కోసం వైసీపీ నిరంతర పోరాటం

## - రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల నిలిపివేతపై కూటమి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి

## - లిఫ్ట్ ఇరిగేషన్ సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం :** రాయలసీమ జిల్లాల ప్రజల తాగు, సాగునీటి హక్కుల కోసం, భావితరాల భవిష్యత్తు కోసం వైసీపీ చేస్తున్న పోరాటానికి పార్లమెంట్‌లో ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఎలాంటి రహస్య ఒప్పందా లలో భాగంగా కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ నిలిపివేశారో రాష్ట్ర ప్రజలకు వివరించాలని, వివరించే ముందు రాయలసీమ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, పొరుగు రాష్ట్రం 800 అడుగుల నుంచే నీటిని తరలిస్తుంటే, రాయలసీమకు న్యాయం జరగాలంటే నాడు జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన ঃరాయలసీమ ఎత్తిపోతలঃ పథకం ఒక్కటే శరణ్యమని ఆయన అన్నారు. రాయలసీమ హక్కుల కోసం చిత్తశుద్ధిగా పోరాటం చేసేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు.

## వాహనాలు తనిఖీ నిర్వహించిన ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి



**లింగాల – సూర్య వాస్తవం:** మండల కేంద్రంలోని పార్నపల్లి, బైపాస్ రోడ్‌లో సోమవారం, ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి, వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని, అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి గా హెల్మెట్ వాడాలని, వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'హిందూ సమ్మేళనం'లో విద్యార్థుల కృషి అభినందనీయం

### – విద్యార్థులకు మెమంటోలు పంపిణీ



**సింహాద్రిపురం – సూర్య వాస్తవం, జనవరి 5:** సింహాద్రిపురం మార్కెట్ యార్డ్‌లో గత నెల 28న జరిగిన జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. కోలాటం తదితర కార్య క్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. దీంతో సోమవారం క్లాసులు ముగింపు అనంతరం ప్రత్యేక అభినందన సమేశం నిర్వహించారు. హిందూ సమ్మేళనం ప్రతినిధి కుమ్మేత లక్ష్మనారాయణరెడ్డి తదితరులు పాల్గొని మెమెంటోను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సతీష్ కన్నా ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ

## వికసిత భారత్ జీ రామ్ జీ పథకంపై అవగాహన



**వేంపల్లె – సూర్య వాస్తవం :** స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ, వికసిత భారత్ జీ రామ్ జీ పథకంపై ప్రజలకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి వివరించారు. కూటమి ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకమును పేరు వికశిత భారత్ జి రామ్ జిగా మార్చడం అయిందని తెలిపారు. వంద రోజులు ఉన్న పని దినాలను 125 రోజులకు పెంచడం జరిగిందని తద్వారా కూలీలకు వేతనాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. కూలీల వేతనాలు కూడా సరైన సమయంలో నిర్ణీత సమయానికి చెల్లించే విధంగా ఆలస్యం అనేది లేకుండా చెల్లింపులు జరుగుతాయని ఈ పథకం ద్వారా గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం పంచాయతీలో ప్రణాళిక బద్ధంగా పనులు చేయడం మరి ముఖ్యంగా ఈ వికసిత భారత్ పథకంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఇటువంటి ఇబ్బందులు లేకుండా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వికసిత భారత ప్రధాన ఉద్దేశం మెరుగైన హామీ –తృడమైన నిబద్ధత –సమర్థ పాలనకు వికసిత భారత్ ముఖ్య ఉద్దేశమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారధి రెడ్డి పేర్కొన్నారు.

## ఆంగ్లంపై పట్టు సాధించండి

### – ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎమ్ మునిరత్నం





**కుప్పం– సూర్య వాస్తవం:** ఆంగ్ల భాషపై పట్టు సాధించడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చునని ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం విద్యార్థులకు సూచించారు. సోమవారం కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీచింగ్ ఇంగ్లీష్ ఇన్ ఇండియా: ప్రాబ్లమ్స్, ఇన్నోవేషన్స్ అండ్ ఇంటర్వెన్షన్స్ అనే అంశం పై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీస్ మునిరత్నం విద్యార్థులకు ఆంగ్ల భాష ప్రాధాన్యత గురించి వివరించారు. పీయంకే ఉడా ఛైర్మన్ డా.సురేశ్ బాబు మాట్లాడుతూ... విద్యార్థులు ఇంగ్లీష్ లో భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు పెంచుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ వి నారాయణమూర్తి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా అధ్యాపకులు సులభంగా విద్యార్థులలో ఆంగ్ల భాషా నైపుణ్యాలను మెరుగు పరచవచ్చునని అన్నారు. సదస్సు యొక్క ప్రాధాన్యతను సదస్సు సమన్వయకర్త డా. సి. రాజ్యలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యేంద్ర శేఖర్, కన్నన్, పీఎం ఉషా కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్, అధ్యాపకులు నమ్రత, డా. మాధవి, డా. చంద్రబాబు, వివిధ కళాశాలల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దకుడాల గ్రామంలో పశు వైద్య శిబిరం





**పులివెందుల – సూర్య వాస్తవం:** పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు జాతీయ సేవా పథకంలో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 02 జనవరి నుండి 08 జనవరి వరకు లింగాల మండలం పెద్దకుడాల గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నారు. నాల్గవ రోజు సోమవారం అనగా 05 జనవరిన పెద్దకుడాల గ్రామంలో ౘపశు వైద్య శిబిరంౘ నిర్వహించారు. అనంతరం స్వచ్ఛత కార్యక్రమం పెద్దకూడాల గ్రామంలో నిర్వహించారు. కళాశాల నిర్వహించిన పశు వైద్య శిబిరం కార్యక్రమానికి లింగాల పశు వైద్య అధికారి డాక్టర్ ఎన్.ఎస్. మంగేష్, పశు వైద్య సహాయకులు నాగా నాయక్, నరేంద్ర విచ్చేశారు. ఈ పశు వైద్య శిబిరంలో గొర్రెలకు నట్టల నివారణ మందు తాగించారు, ఆవులకు గర్భ నిర్ధారణ పరీక్షలు చేశారు, గ్రామంలో కోళ్లను కూడా పరిశీలించారు. కొన్ని పశువులకు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలు గ్రామస్తులకు తెలియజేశారు. అనంతరం స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదాన ప్రాంగణంలో ఉన్న మొక్కలకు పాదులు తీసి అడ్డుగా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. గ్రామంలోని కొన్ని వీధులలో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమం అధికారి ఇంజినీర్ నజ్మా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి తమ పాత్ర పోషించాలన్నారు. ప్రతి ఒక్కరికి సామాజిక స్పృహ అవసరమని, చెత్తను చెత్తబుట్ట లోనే వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకము కార్యక్రమ అధికారులు ఇంజినీర్ నజ్మా డాక్టర్. జయమ్మ, అధ్యాపకులు డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్. వి. సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, గ్రామస్తులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదాలకు కారణమవుతున్న గోడను తొలగించండి

### – కడ పీడీకి ప్రజల వినతి



**కుప్పం – సూర్య వాస్తవం :** కుప్పం పురపాలక సంఘం పరిధిలోని 19వ వార్డు ప్యాలస్ ఎక్స్ టెన్షన్ లో గల సెరికల్చర్ కార్యాలయం ప్రహరీ గోడ చాలా ఇరుకుగా ఉందని అందువల్ల ఆ రహదారిలో ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని స్థానికులు కడ పీడీ వికాస్ మర్మత్‌కు వినతి పత్రం అందజేశారు. ఆ కార్యాలయం సమీపంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని. కనుక సదరు కార్యాలయం ప్రహరీ గోడను తొలగించి ప్రజల రాకపోకలకు ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రీవెన్స్‌లో కడ పీడీకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డ్ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్, జిమ్ దాము, నాయకులు మంజునాథ్, చంద్రశేఖర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ చిత్తశుద్ధికి ఈ రీసర్వే నిదర్శనం

### – ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**శాంతిపురం – సూర్య వాస్తవం :** ప్రభుత్వ చిత్తశుద్ధికి ఈ రీసర్వే కార్యక్రమం నిదర్శనమని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. సోమవారం కడపల్లి గ్రామపంచాయతీ పోడూరు గ్రామంలో పల్లె పండగ 2.0 భాగంగా గోకులం షెడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కడపల్లి పంచాయతీలోని రైతులకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నిష్పక్షపాతంగా రైతులు భూములను రీ సర్వే చేసి ప్రభుత్వ రాజ ముద్ర తో పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు వైద్యం శాంతారాం, మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఉదయ్ కుమార్, క్లస్టర్ల బాధ్యులు రాజేంద్ర, పివి నాగరాజు ప్రధాన కార్యదర్శి మంజునాథ్, సింగిల్ విండో ఛైర్మన్ గోపాల్ లేబర్ వెల్ఫేర్ అసిస్టెంట్, డైరెక్టర్ విశ్వనాథ నాయుడు, చంద్రశేఖర్ ప్రసాద్, బీరేష్, గిరి, శ్యామలమ్మ, సరితమ్మ, సుగుణమ్మ, ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పై అవగాహన

**పులివెందుల – సూర్య వాస్తవం:** పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) 2005 పై అవగాహన కార్యక్రమంౘ జనవరి 05 న అనగా సోమ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం 2005 ప్రాముఖ్యతను విద్యార్థులకు కళాశాల సిబ్బందికి ఇంచార్జ్ స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్ తెలియజేశారు. సమాచార హక్కు చట్టంలో ఉన్న వివిధ నిబంధనల గురించి తెలుసుకుని, దానిని వారి అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కళాశాల స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.






## వికసిత్ భారత్ లక్ష్య సాధనకు గ్రామసభలే పునాది

### – వీబీ జి రామ్ జీ గ్రామసభ అవగాహన పోస్టర్లను విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం:** వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అజీవిక మిషన్ (గ్రామీణ) కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీస్తుళ్లాలనే లక్ష్యంతో... సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పిజిఆర్ఎస్ హాల్లో గ్రామసభల అవగాహనపై రూపొందించిన వీబీ జి రామ్ జీ ప్రచార పాంప్లేట్స్, పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వీబీ జి రామ్ జీ కార్యక్రమానికి అనుగుణంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభల ద్వారా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలు రూపొందించు కోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే శ్రామికులు అందరూ వీబీ జి రామ్ జీ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కోరారు. మెరుగైన హామీ, దృఢమైన నిబద్ధత, సమర్థ పాలన – ఇదే వికసిత్ భారత్ లక్ష్యం అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామసభలు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ, జిల్లా డ్వామా పీడీ విజయప్రసాద్, పుట్టపర్తి క్లస్టర్ ఏపీడి రమేష్ బాబు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలు

## ముస్తాబ్ అవుతున్న లేగ దూడల ప్రదర్శన




**తనకల్లు – సూర్య వాస్తవం:** శ్రీ సత్య సాయి జిల్లా తనకల్లు మండల పరిధిలో బొంతలపల్లి పశు వైద్యశాల లో పాల్యం వారి పల్లి గ్రామం నందు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమము డి.ఎ.హెచ్.ఓ– పుట్టపర్తి, డి.డి – పెనుగొండ, ఈవో – డి.ఎల్.డి.ఏ అనంతపురం వారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ప్రదర్శన కొరకు 60 దూడలను బొంతలపల్లి , టి.సదుం , కొక్కంటి, కోర్తికోట గ్రామ ప్రజలు తీసుకురావడమైనది. అన్ని దూడలను పరిశీలించి బహుమతులు ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతి శ్రీ హరి ప్రసాద్, ఉస్తిన్ పల్లి అనే రైతు దూడకు ఇవ్వడం జరిగింది.డాక్టర్ సుభదాసు ,డి ఎ హెచ్ ఓ మాట్లాడుతూ ఎదకు వచ్చినటువంటి పశువులకు ఆడ దూడ పుట్టే ఎద సూదిని ఉచితంగా అందించే కార్యక్రమం వచ్చిందని 1850 రూపాయలు విలువచేసే ఎద సూదిని ఉచితంగా పశువులకు వేస్తారని ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని భవిష్యత్తులో మగదూడలు పుడితే వాటిని పెంచుకోలేక అమ్ముకొనే పరిస్థితి రాకూడదని తెలియజేశారు. డాక్టర్ వెంకటేష్ ఈవో డి ఎల్ డి ఏ మాట్లాడుతూ దూడల ప్రదర్శన ప్రతి మండలంలో ఒకటి ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని వచ్చిన రైతులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరిజ,డాక్టర్ ఎం కేశవయ్య , డాక్టర్ శివ శంకర నాయక్, పి హరినాథ్ రెడ్డి ,డాక్టర్ ఎం రవి నాయక్, పి విజయకుమార్ మరియు పశు వైద్యసహాయకులు పాల్గొన్నారు

## పీజీఆర్ఎస్ అర్జీలకు

# సకాలంలో నాణ్యతతో పరిష్కారం చూపాలి

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**
**- 25 మండలాల నుండి వచ్చిన అర్జీదారులకు తాగునీరు, నీడ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్**



**కడప/అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి కేంద్రంగా జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లాకళ్యాణి,జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు, సర్వే ఏ డి భరత్ కుమార్, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో,నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు



తీసుకోవాలన్నారు. డివిజన్, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలను, గ్రామాలను పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిం చేందుకు కృషి చేయాలనితెలిపారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో సమస్యలపై పూర్తి అవగాహన అధికారులు కలిగి ఉండాలని అన్నారు.

జిల్లాలోని ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన లక్ష్యాలను చేరుకునే విధంగా అధికారులు క్రమశిక్షణతో పని చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 281అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

**అన్నమయ్య జిల్లా మదనపల్లి లో 25 మండలాల నుండి వచ్చిన అర్జీదారులకు తాగునీరు, నీడ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్**

ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం మదనపల్లికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ త్రాగునీరు, నీడ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం గ్రామంలో

# స్వచ్ఛభారత్ గ్రామసభ



**నాయుడుపేట - సూర్య వాస్తవం :** భీమవరం గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ప్రభుత్వం అందించిన బుట్టలను రంగుల ఆధారంగా వినియోగించుకోవాల్సిన విధానాన్ని గ్రామ ప్రజలకు వివరించారు. చెత్తను వేరు చేయడం ద్వారా గ్రామ పారిశుద్ధ్యం మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు.భీమవరం సచివాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో భీమవరం గ్రామ ఉపసర్పంచ్ గోనుబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెప్పారుఉ ఇప్పటివరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు 100 రోజుల ఉపాధి కల్పించేవారని అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఆ పథకం స్థానంలో 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. గతంలో ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నూరు శాతం నిధులు కేటాయించేదని, ప్రస్తుతం 60 శాతం మాత్రమే కేంద్రం ఇస్తూ మిగిలిన 40 శాతం రాష్ట్ర ప్రభుత్వంపై భారం మోపుతున్నారని తెలిపారు. 19 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం భారీ అప్పుల్లో కూరుకుపోయిన పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకానికి రాష్ట్రం నుంచి నిధులు సమకూర్చడం కష్టమని అన్నారు. 125 రోజుల పని కల్పించాలనే లక్ష్యంతో తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ పథకానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం గ్రామ సర్పంచ్ అమృత సరళ, ఉపసర్పంచ్ గోనుబాబు, పంచాయితీ కార్యదర్శి మల్లు గోపాల్, గ్రామ పెద్దలు పోతిరెడ్డి, కోటపూరి వెంకటసుబ్బయ్య, సంచి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, మత్తు పదార్ధాలు నిర్మూలనే లక్ష్యం

**- టీ కేఫ్లు, పాన్ షాప్లలో స్నిఫర్ డాగ్చే ఆకస్మిక తనిఖీలు**





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు... అనంతపురం 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టీ కేఫ్లు, పాన్ షాప్లలో అకస్మాత్తు (సర్ప్రైజ్) తనిఖీలు నిర్వ హించారు. ఈ తనిఖీలను 2 టౌన్ పీఎస్ సీఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో, ఎస్ఐ శరత్ చంద్ర, ఈగల్ సెల్ సబ్ ఇన్స్పెక్టర్ హనుమంత, ప్రత్యేక పార్టీ పోలీస్ కాని స్టేబుల్స్తో పాటు నార్కోటిక్ డాగ్ "స్నిఫరు (డాగ్ హ్యాండ్లర్తో కలిసి) పాల్గొని నిర్వహించారు. ఈ సర్ప్రైజ్ చెకింగ్ ప్రధానంగా గాంజా మరియు ఇతర మత్తు పదార్థాలు (డ్రగ్స్) అక్రమంగా అమ్మకం లేదా వినియోగం జరుగుతున్నదా అనే అంశాలను నిర్ధారించేందుకు చేపట్టబడింది. తనిఖీల సందర్భంగా ప్రజలకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు, వర్తించే చట్టాలు,విధించే శిక్షలు గురించి అవగాహన కల్పించడంతో పాటు, గాంజా లేదా డ్రగ్స్కు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 లేదా అత్యవసర సేవల నెంబర్ 112 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించడం జరిగింది. ప్రజా శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, అనంతపురం జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చే దిశగా జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు.

# రెవెన్యూ సమస్యల సమగ్ర పరిష్కారానికే రెవెన్యూ క్లినిక్స్

**- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**




**కడప/అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సంబంధిత సమస్యలను మరింత సమగ్రంగా పరిష్కరించేందుకు ‹రెవెన్యూ క్లినిక్స్› కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ ఆవరణలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో నూతనంగా రెవెన్యూ సమస్యల అర్జీల స్వీకరించే ఆరు వేర్వేరు సమస్యలకు సంబంధించి ‹రెవిన్యూ క్లినిక్› కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్జీదారుల నుండి అర్జీలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ భూ వివాదాల శాశ్వత, సమగ్ర పరిష్కారానికి ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ సేవలతో పాటు జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ ఆవరణం తో పాటు రెవెన్యూ డివిజన్ వారీగా జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించిన మేరకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు కూడా ప్రభుత్వం నుంచి అందాయన్నారు. ప్రత్యేకంగా ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమం లో తాసిల్దార్లు, ఆర్డీవో ఒకే చోట ఉండి, రికార్డులన్నింటిని సిద్ధంగా ఉంచుకుని, ఏదైనా గ్రీవెన్స్ వచ్చినప్పుడు అర్జీదారున్ని కూర్చోబెట్టి సావధానంగా విని అక్కడే పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

అడంగల్లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎఫ్లైన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూముల సమస్యలు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, అలాగే జిల్లాలోని వివిధ మండలాల నుంచి అందిన భూ వివా దాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రతి కౌంటర్ లో కూడా ఒక తాసిల్దారు, కలెక్టరేట్ నుంచి సూపరింటెండెంట్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చిన అర్జీదారుల సమస్యల కు సంబంధించి అర్జీలను కూడా కౌంటర్ లోనే రాస్తారు. మీసేవ ఏపీ సేవలో ఏదైనా డిజిటలైజ్ చేయాల్సి వస్తే ఎన్రోల్ చేయించి నిర్ణీత కాలపరిమితి లోగా పరిష్కరించేందుకు కృషి చేస్తారు. దీనిపై ఏదైనా ఫిర్యాదు అందిన తర్వాత దాని నమోదు నుంచి పరిష్కరించే వరకు తీసుకోవాల్సిన చర్యలపై తాసిల్దార్లకు, ఆర్డిఓలకు ప్రతివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలిస్తామన్నారు. సమస్యను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలోకి వెళ్లారా లేదా, పరిశీలన చేశారా, ఫిర్యాదు పరిష్కరించిన తర్వాత అర్జీదారుకు ఆ ప్రతిని అందజేసినట్లు కూడా పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. మండల స్థాయి సమస్యలపై ప్రజలు కలెక్టరేట్ కు వస్తే పరిష్కారం అవుతాయన్న అపోహను వదలి స్థానిక సమస్యలను స్థానికంగా ఉన్న ఆర్డిఓ, తాసిల్దారు అధికారులు దృష్టికి తీస్కుల్లి పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.

# వి బిబి జి రామ్ జితో పల్లెల్లో ప్రగతి




**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం :** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన ప్రాంగణంలో గ్రామపంచాయతీ గ్రామసభను సోమవారం నిర్వహించారు. ఎంపీపీ వీర నారాయణరెడ్డి అధ్యక్షతన సోమిరెడ్డిపల్లి గ్రామసభ నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా విజిలెన్స్ అధికారి జుబేదా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విబి జిరామ్ జి పథకంలో నాలుగు అంశాలకు సంబంధించిన పనులకే అధిక ప్రాధాన్యం అందులో జల సంరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, జీవనోపాధి వసతులు, పకృతి వైపరీ త్యాలను ఎదుర్కొని పనులు మాత్రమే చేపడతారన్నారు. అనంతరం మండల అధ్యక్షులు సి వీర నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును వి బి జి రామ్ జి అనే పేరుతో నూతన కార్యచరణ అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా గతంలో 100 రోజుల పని దినాలు ఉండేవని నూతన పేరుతో 125 రోజుల పని దినాలు కల్పిస్తారు అన్నారు అలాగే గ్రామాలలో ప్రజలకు మౌలిక వసతులతో పాటు అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తారన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ విబిజి రామ్ జి ఉపాధి పథకం ద్వారా ఇక వ్యవసాయ పనులకు కూలీల కొరత రాకుండా విత్తనాలు నూర్పుళ్ళు ఎక్కువగా ఉండే ఖరీఫ్ సీజన్లో 60 రోజుల పాటు ఈ పథకాన్ని నిలిపివేసి దీని కింద చేపట్టే పనుల ప్రణాళిక పర్యవేక్షణ అంతా గ్రామ పంచాయతీల ద్వారానే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి పల్లె సహకార సంఘం చైర్మన్ సాంబశివరెడ్డి , మండల అభివృద్ధి అధికారి రామచంద్రా రెడ్డి, ఏపీవో హరికృష్ణ, ఈ ఓ పి ఆర్ డి వెంకటసుబ్బయ్య, తెలుగుదేశం మండల నాయకుడు పూజ శివయ్య యాదవ్, బిజెపి మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి ,మస్తాన్,సూరి,శీను తదితరులు పాల్గొన్నారు.

# రా(కా)ముడుపై సస్పెన్షన్ వేటు

**- మహిళా చిరుద్యోగులపై అధికారి లైంగిక వేధింపుల ఫలితం**
**- పులివెందుల మున్సిపల్ కమిషనర్పై సస్పెన్షన్ వేటు**
**- ఇన్ఛార్జి కమిషనర్గా సురేష్ బాబు బాధ్యతలు స్వీకరణ**



**కడప - సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడుకు శాఖ పరమైన చర్యలు తీసుకున్నారు. సీడీఎమ్ఏ కార్యాలయంలో రిపోర్ట్ చేసుకోవాలని సోమవారం ఆదేశాలు రావడంతో కమిషనర్ రాముడు బయలుదేరి వెళ్లారు. పులివెందుల ఇన్ఛార్జ్ కమిషనర్గా డీఈసీ సురేశ్ బాబును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల మున్సిపల్ కమిషనర్ రాముడుపై వేధింపుల ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

**పులివెందుల పురపాలిక కార్యాలయంలో అధికారి అకృత్యాలు :**

పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య విభాగం లో పనిచేసే పలు చిరు ఉద్యోగులపై మున్సిపల్ కమిషనర్ రాముడు వేధింపులు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. మున్సిపల్ కార్యాలయంతోపాటు ఇంట్లో కూడా క్లీనింగ్ పనులు చేయాలని హుకుం జారీ చేసిన అధికారి. ఇంటికి పోతే అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడంటూ మహిళా ఉద్యోగులు ఆరోపించారు. ఆయన మాట వినకపోతే సమావేశం నెపంతో అనేకమార్లు తన కార్యాలయం కు రప్పించుకొని దాదాపు పలువురు మహిళా సచివాలయ సిబ్బందికి సైతం వేదింపులకు పాల్పడ్డారని సమాచారం. కనీసం కూర్చోబెట్టకుండా మీటింగ్ మొత్తం నిలబెట్టేవారని వారు ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విచారణ చేపట్టి అధికారిపై చర్యలు తీసుకోవాలని మహిళా ఉద్యోగుల డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు మున్సిపల్ కమిషనర్ రాముడుపై శాఖపరమైన చర్యలు తీసుకున్నారు.

**పులివెందుల ఇన్చార్జ్ కమిషనర్గా సురేష్ బాబు**

పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడుపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడంతో ఆయన స్థానంలో మునిసిపల్ ఇన్చార్జి కమిషనర్గా సురేష్ బాబు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ తాత్కాలికంగా తనను ఇన్చార్జి కమిషనర్గా నియమించడం జరిగిందన్నారు. కొత్త కమిషనర్ వచ్చేవరకు బాధ్యతలు నిర్వహిస్తానన్నారు.

# పనబాక లక్ష్మకి నాయుడుపేటలో ఘన స్వాగతం





**నాయుడుపేట - సూర్య వాస్తవం:** తెలుగు దేశం పార్టీ నూతన తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలిగా నియమితులైన మాజీ కేంద్ర మంత్రి, టీటీడీ బోర్డు సభ్యురాలు గౌరవనీయులు పనబాక లక్ష్మ నాయుడుపేటకు విచ్చేశారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ స్వగృహంలో ఆమెకు నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ సాదర స్వాగతం పలికారు. అనంతరం పనబాక లక్ష్మ నాయుడుపేట పోలేరమ్మ దేవస్థానంలో కూటమి నాయకులతో కలిసి అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలకు శాంతి, శ్రేయస్సు కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గురునాథం, గిండి సతీష్, బాలు శెట్టి, కుంపటి శ్రీను, పవన్ కళ్యాణ్, రెడ్డి శ్రీనివాస్, జ్యోతిష్తో పాటు వీర మహిళలు సల్మా, హేమ తదితర జనసైనికులు పాల్గొన్నారు. కూటమి నాయకుల సమిష్టి భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమం ద్వారా

# విద్యార్థుల అభ్యాసన ఫలితాలు మెరుగుపడాలి

- వికసిత్ భారత్ జి-రామ్-జి పథకాన్ని వినియోగించుకొని జిల్లాలోని చిన్న తరహా నీటిపారుదల చెరువులను నింపాలి
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**కడప/అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమం ద్వారా 09, 10వ తరగతి విద్యార్థుల అభ్యాసన ఫలితాలు మెరుగుపడాలని, వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని వినియోగించుకొని జిల్లాలోని చిన్న తరహా నీటిపారుదల చెరువులను నింపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్... మదనపల్లి సబ్ కలెక్టర్ రాయచోటి, పీలేరు ఆర్ డి ఓ, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తాసిల్దార్లు, హౌసింగ్ తదితర శాఖల సిబ్బందితో... మై స్కూల్ మై బ్రైడ్ వికసిత్ భారత్ జి రామ్ జి పి జి ఆర్ ఎస్ ద్వారా అందే అర్జీల పరిష్కారం జిల్లాలో చేపడుతున్న ముఖ్యమైన ప్రాజెక్టులకు భూసేకరణ రీ సర్వే స్వామిత్వ స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్... మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమం పై సమీక్షస్తూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్న గెజిటెడ్ అధికారులు ఆయా పాఠశాలల్లో 9 మరియు 10 తరగతిలో చదువుతున్న విద్యార్థులకు గెజిటెడ్ అధికారులు రోల్ మోడల్ గా నిలిచి అభ్యసన ఫలితాలను పెంచాలన్నారు. ఇంగ్లీష్ మాట్లాడే ఆసక్తిని పెంచాలని ఇంగ్లీష్ మాట్లాడగలిగే సామర్థ్యాన్ని పెంచాలని ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించి మంచి ఫలితాలు రాబట్టాలన్నారు. జిల్లా పాలన యంత్రాంగం రూపొందించిన ఏఎన్ఎం విస్తా మొబైల్ అప్లికేషన్ లో సంబంధిత గెజిటెడ్ అధికారులు వారికి కేటాయించబడిన పాఠశాలల తనిఖీ, అభ్యసన వివరాలు తదితర అంశాలను పొందుపరచాలన్నారు.
ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలపై సమీక్షస్తూ... ప్రజలకు నాణ్యమైన పరిష్కారాలను చూపాలని ఆదేశించారు. నూతన సాంకేతికతలను వినియోగించుకొని అర్జీలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. వికసిత్ భారత్ జి-రామ్-జి అంశంపై జిల్లా కలెక్టర్ సమీక్షస్తూ... అన్ని మండలాల ఎంపీడీవోలు అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకొని నిర్దేశించిన లక్ష్యలను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో చేపడుతున్న ముఖ్యమైన ప్రాజెక్టులైన ఎమ్మెస్ ఎం ఇ పార్కుల ఏర్పాటు రైల్వే లైన్ క్రాసింగ్ పాయింట్లు ఏర్పాటు తదితర ప్రాజెక్టులకు అవసరమయ్యే భూ సేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. హౌసింగ్ శాఖ పై సమీక్షస్తూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని హౌసింగ్ శాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం పై సమీక్షస్తూ మున్సిపల్ కమిషనర్లు స్వచ్ఛతపై దృష్టి సారించి ప్రతిరోజు యాంటీ లార్వా కార్యక్రమాన్ని తూచా తప్పకుండా చేయాలన్నారు. మునిసిపల్ నీరు కలుషితం కాకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే పై సమీక్షస్తూ ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మరియు స్పందిని ఆదేశించారు. జిల్లాలో ఉన్న చిన్న తరహా నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షస్తూ ఎంపీడీవోలు మరియు నీటి పారుదల శాఖ ఏఈలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఉన్న అన్ని చిన్న తరహా నేటిపారుదల చెరువులను నింపేలా చర్యలు చేపట్టాలన్నారు. వికసిత్భారత్ జి రామ్ జి పథకాన్ని చెరువులకు నీటిని తీసుకువెళ్లే ఫీడర్ కాలువల పూడిక తీత తదితర పనులకు వినియోగించుకోవాలని సూచించారు.
జిల్లాలో పంపిణీ చేస్తున్న నూతన పట్టాదారు పాసు పుస్తకాలు, రీ సర్వే, స్వామిత్వ అంశాలపై జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ రెవెన్యూ శాఖ సర్వే శాఖ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణి, రాయచోటి పీలేరు ఆర్డిఓ శ్రీనివాస్, అన్ని మండలాల తాసిల్దారులు మున్సి పల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు, ఇరిగేషన్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛ సంక్రాంతిని

# విజయవంతం చేద్దాం

- పరిశుభ్రం, ఆరోగ్యకరమైన పంచాయతీగా తీర్చిదిద్దుతాం
- జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



**వేంపల్లె – సూర్య వాస్తవం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఈఓ నాగభూషణం రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్య సమస్య తలెత్తకుండా ప్రజలు కూడా భాగస్వామ్యం కావాల న్నారు. స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పంచాయతీగా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు గోసల ఆంజనేయులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్దిరేవులలో
## స్వచ్ఛ సంక్రాతి గ్రామసభ



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం :** మండల పరిధిలోని మద్దిరేవుల గ్రామంలోనీ ఈడిగపల్లి సచివాల యంలో డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ ఆధ్వర్యంలో వికసిత భారత్ జి రామ్ జి అండ్ స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామంలో భాగంగా గ్రామ సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ వికసిత భారత్ జి రామ్ జి అండ్ స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం గురించి ప్రజలకు వివరించారు. అనంతరం డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్యం పనులు చేపట్టాలని దీని ద్వారా గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దా లన్నారు. ఉపాధిపనులు కొత్తగా 125 రోజులు పని దినాల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీలు రజనీష్ రెడ్డి, వేణుగోపాల్ గ్రామ నాయకులు ఆంజనేయులు, రవిరాజు ఉపాధి, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఏపీ మోడల్ స్కూల్‌లో
## గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తులు ఆహ్వానం

**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం :** ఏపీ మోడల్ స్కూల్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ ఎకనామిక్స్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వరాల రమేష్ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఎంఏ బీఈడీ ఎకనామిక్స్ చేసి 50శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అలాగే విద్య బోధనలో అనుభవం కలిగిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను లక్కిరెడ్డిపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో అందజేయాలని ఆయన కోరారు.

## పండుగ వాతావరణంలో

# గండి కోట ఉత్సవాల నిర్వహణ

- మన సంస్కృతిని చాటిచెప్పే బాధ్యత మనందరిది
- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- జనవరి 11, 12, 13 తేదీల్లో వైభవంగా గండికోట ఉత్సవాల నిర్వహణ





**కడప/అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** రాయలసీమ చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే ‹గండికోట ఉత్సవాల‹ ను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తమ వంతు బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో గండికోట ఉత్సవాల ఏర్పాట్ల ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా ఎస్పీ షల్కేనచికేత్ విశ్వనాథ్, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గండికోట ఉత్సవాలు కడప జిల్లా ఖ్యాతిని విస్తరించే ప్రత్యేక వేదిక అన్నారు. పర్యటకంగా చుస్తే కడప కంటే గండికోట టూరిజం స్పాట్ విశ్వవ్యాప్తంగా సుపరిచితమే అన్నారు. అలాంటి ప్రాచుర్యం ఉన్న గండికోట యొక్క భౌగోళిక స్వరూపాన్ని మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడం జిల్లా వాసులుగా మన అందరి బాధ్యత అన్నారు. వాస్తవికంగా చుస్తే కడప అనేది స్వచ్ఛమైన ప్రేమకు, ఆప్యాయత, అనురాగానికి ప్రతీక అన్నారు. గొప్ప సంస్కృతికి పుట్టినిల్లు అయిన కడప జిల్లా స్వభావాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ గండికోట ఉత్సవాలు చక్కటి వేదిక కావాలని కోరారు. అందుకోసం మన సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పేందుకు వార్తా పత్రికలు, న్యూస్ చానెళ్లు, సామాజిక మాధ్యమాలు కూడా తమ వంతు బాధ్యతను తీసుకోవాలన్నారు. అంతేకాకుండా గండికోట పర్యాటక ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా చేపట్టే అన్ని రకాల కార్యక్రమాలకు సంబంధించిన మ్యాపులను ఈవెంట్ మేనేజర్లు ప్రదర్శించగా జిల్లా కలెక్టర్ వాటిపై పలు సూచనలు, సలహాలను అందించారు. పనుల నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండా రాయలసీమ వైభావాన్ని, గండికోట చారిత్రక ప్రాశస్త్యాన్ని వివరించే అన్ని రకాల కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.
అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 11, 12, 13 తేదీల్లో జరగనున్న గండికోట పర్యాటక ఉత్సవాలను జిల్లా పర్యాటక, చారిత్ర, సాంస్కృతిక వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసేలా ఉత్సవాలను అత్యంత ప్రధాన్యతతో కళాత్మకంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందనన్నారు.
ఉత్సవాలు జరిగే మూడు రోజుల పాటు.. ఉదయం నుండి రాత్రి వరకు వివిధ అంశాలపై ప్రదర్శనలు ఉంటాయన్నారు. మొదటి రోజు రాయలసీమ ప్రాంత చారిత్రక, స్థానికత సాంస్కృతిక వైభవాన్ని తలపించేలా వేదికపై కథలు చెప్పడం, నృత్య రూపకాలను ప్రదర్శించడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక నిర్ణీత ప్రదేశంలో అడ్వెంచర్ స్పోర్ట్ తోపాటు సాంస్కృతిక క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండవ రోజు రాయలసీమ వంటరుచుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ఏవైనా పాల్గొనే అవకాశాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ స్టుడెంట్స్, విసిలను కూడా ఉత్సవాల్లో భాగస్వామ్యం చేస్తూ ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, చిత్ర కళలపై పర్ఫార్మెన్స్, పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే ప్రతి అంశాన్ని కూడా గండికోట ఉత్సవ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక సూచిక బోర్డులు, వాటితో పాటు ప్రత్యేకంగా ఆ కార్యక్రమాల వేదికల వద్దకు సందర్శకులు సులుగలవుగా చేరుకునేందుకు గూగుల్ రూట్ మ్యాప్ నుంసూచించే క్యూఆర్ కోడ్ లను కుడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గండికోట ఉత్సవాలకు సంబంధించి హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ పాయింట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంటాక్ సంస్థ ఆధ్వర్యంలో గండికోట సాంస్కృతిక వైభవాన్ని తెలిపే కల్చర్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్సవాలకు మునుపే పూర్తి కావాల్సిన పలు ముఖ్యమైన పనులను పరిశీలించి ఎంట్రన్స్, వెలివేషన్, పార్కింగ్, అమినిటీ భవనం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎపిటిడిసి ఇంజనీర్లు, ప్రాజెక్ట్ కన్సల్టెంట్ లను ఆదేశించారు. పర్యాటకులు బస చేసేలా షెల్టర్లు, విఐపి లాంజ్, తాత్కాలిక టాయిలెట్లు, స్టాల్స్, రోడ్లు, వాటర్ సప్లై, విద్యుత్ మొదలైన సదుపాయాలతో పాటు.. పర్యాటకులను ఆకట్టుకునేలా లైట్ షో లు, విద్యుత్ దీపాలంకరణ చేపట్టాలన్నారు. ప్రత్యేకించి టూరిస్టులను ఆకర్షించేలా గండికోట వద్ద వ్యూపాయింట్ తో పాటు, చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించేలా నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, డిఆర్డీఏ, మెప్మా పిడీలు రాజ్యాలక్ష్మ, కిరణ్ కుమార్, డీపీపీ రాజ్యలక్ష్మ, రిమ్స్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, ఏపీ టిడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, డీఈ పెంచలయ్య, ఎపిఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ చంద్రశేఖర్, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడుకొండలు, జిల్లా ఫైర్ ఆఫీసర్ ధర్మారావు, డ్వామా పీడి అదిశేషారెడ్డి, విజ్ క్రాఫ్ట్ ఈవెంట్ మేనేజ్మెంట్ మేనేజర్ ఉర్బీ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 18 నుంచి
# రంజాన్ మాసం ప్రారంభం
### - మార్చి 20న ఈద్-ఉల్-ఫితర్



**కువైట్ సిటీ – సూర్య వాస్తవం:** ముస్లింల పవిత్ర రంజాన్ మాసానికి సంబంధించి ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త, కువైట్ ఖగోళ సంఘం అధ్యక్షుడు ಃఅల్-సాదూన్ಃ కీలక అంచనాలను వెల్లడించారు. ఈ ఏడాది (2026) ఫిబ్రవరి 18వ తేదీ నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానుందని ఆయన తెలిపారు. ఖగోళ అంచనాల ప్రకారం ముఖ్యాంశాలు: 30 రోజుల ఉపవాసాలు ఈసారి రంజాన్ మాసం మొత్తం 30 రోజుల పాటు ఉండనుంది. ఫిబ్రవరి 18న ప్రారంభమయ్యే ఈ పవిత్ర మాసం మార్చి 19 వరకు కొనసాగుతుంది. మార్చి 20న ఈద్ రంజాన్ మాసం ముగిసిన తర్వాత జరుపుకునే ಃఈద్-ఉల్-ఫితర్ಃ (రంజాన్ పండుగ) మార్చి 20వ తేదీన వస్తుందని అల్-సాదూన్ వివరించారు. పవిత్ర మాస ప్రాశస్త్యం నెలవంక కనిపించడం ఆధారంగా ఇస్లామిక్ క్యాలెండర్ మారుతున్నప్పటికీ, ఖగోళ గణనల ప్రకారం ఈ తేదీలు ఖరారయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ ఉపవాస దీక్షల కోసం కువైట్‌లో ఇప్పటికే ఏర్పాట్లు మరియు సన్నాహాలు మొదలయ్యాయి.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )